


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 07-12-2025 పేజీలు : 22




# భారత్ ఘన విజయం

## ఉత్కంఠ పోరు మధ్య సిరీస్ కైవసం

2వ పేజీలో

- సౌత్ ఆఫ్రికా పై సూపర్ విక్టరీ
- ఓపెనర్ యశస్వి జైస్వాల్ సెంచరీ
- రాణించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ
- ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా కోహ్లీ

# గ్రేటర్ లోకి పంచాయతీలు..!

- పెరగనున్న విశాఖ నగర పరిధి..
- కొన్ని కొత్త మండలాల విలీనం కు ప్రతి పాదం..!
- సమగ్ర అభివృద్ధి కోసం విలీన ప్రక్రియ
- ప్రభుత్వ దృష్టికి ప్రతిపాదనలు



- గ్రేటర్ లోకి పంచాయతీలు..!
- నేడో,రేపో అమలకు శ్రీకరం
- ఇప్పటికే ప్రభుత్వానికి ఎమ్మెల్యేలు లేఖలు..

(వార్త 3వ పేజీలో )

# స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం





2 లో



# అప్పన్న సన్నిధిలో మంత్రి అనిత

3వ పేజీలో

# భారత్ ఘన విజయం..

- విశాఖ వేదికగా రోహిత్ శర్మ 20,000 పరుగుల ఘనత
- వన్డే సిరీస్ కైవసం చేసుకున్న భారత్
- భారత్ కు మరోసారి కలిసొచ్చిన విశాఖ ఏసీఏ స్టేడియం
- ఏసీఏ,పోలీసు,ఇతర శాఖలతో అదుతేమైన ఏర్పాట్లు!




**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

విశాఖ వేదికగాదక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించిం. మరో 10 ఓవర్లు ఉండగానే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి సూపర్ విక్టరీ కొట్టిం.ఈ మ్యాచ్ లో యంగ్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ కెరీర్ లో తొలి శతకం నమోదు చేశాడు. 111 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో జైస్వాల్ సెంచరీ అందుకున్నాడు. మరో ఓపెనర్ రోహిత్ శర్మ కూడా 75 పరుగులతో రాణించాడు. ఇక, విరాట్ కోహ్లీ మరోసారి తనదైన శైలిలో దక్షిణాఫ్రికా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 45 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులతో 65 పరుగుల అజేయ అర్ధ శతకంతో చెలరేగాడు. దీంతో భారత్ 2-1తేడాతో వన్డే సిరీస్ ను కైవసం చేసుకుంది.కాగా, ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 47.5 ఓవర్లలో 270 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఓపెనర్ డికాక్ 89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సుల సాయంతో 106 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. కెప్టెన్ బవుమా 48 పరుగులు, బ్రెవిస్ 29 పరుగులు, మహరాజ్ (నాటౌట్) 20 పరుగులు, యాన్సెన్ 17 పరుగులు చేశారు. భారత బౌంగ్‌లో కుల్దీప్, ప్రశిద్ధ్ చెరో నాలుగు, అర్ష్‌దీప్, జడేజా తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా విరాట్ కోహ్లీ నిచాడు.? భారత్ కు కలిసి వచ్చిన విశాఖ గ్రౌండ్..భారత జట్టుకు విశాఖ మధురవాడ అంతర్జాతీయ స్టేడియం కలిసి వచ్చే అంశంగా మారింది.చాలా కీలక మ్యాచ్లలో ఈ గ్రౌండ్లో ఆడిన భారత్ చాలావరకు విజయాల సంఖ్యను నమోదు చేసుకుంది.కొన్ని మ్యాచ్ లు మిగతా అన్ని మ్యాచ్లలో కూడా విజయాలు సాధించింది.ఈ గ్రౌండ్లో భారత్ భారీ స్కోర్ లను కూడా నమోదు చేసింది.ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్షంగా చూసేందుకు దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో విశాఖకు తరలి రావడం జరిగింది.ఈ మ్యాచ్ లో ఓపెనర్ జైస్వాల్ శతకంతో అదరగొట్టాడు.ఇక రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలు కూడా తమదైన శైలిలో ఆడి అర్థ సెంచరీలను కూడా పూర్తి చేసుకున్నారు.ఈ మ్యాచ్ తో వన్డేలలో రోహిత్ శర్మ మొత్తం 20 వేల పురుగులను పూర్తి చేసుకోవడం జరిగింది.ఒక వికెట్ కోల్పోయి భారత్ ఘన విజయం అందుకుంది.? భారత్ కు ఫాన్స్ మద్దతు..మ్యాచ్ నేరుగా తిలకించేందుకు గ్రౌండ్కు వచ్చిన క్రికెట్ అభిమానులు భారత్ గెలవాలని అభిలాషించారు.భారత్ బౌలింగ్ చేసినప్పుడు బ్యాటింగ్ చేసినప్పుడు కూడా పూర్తిగా తమ మద్దతును తెలియజేశారు.విశాఖ గ్రౌండ్ భారత్కు అనుకూలమైన ఫలితం ఇస్తుందని అభిమానులు భావించారు. అనుకున్నట్లుగానే ఫలితం వచ్చిం. సౌతాఫ్రికా ఓడిపోయిం. భారత్ గెలిచింది.దీంతో అభిమానులు గ్రౌండ్ లోపల గ్రౌండ్ బయట సంబరాలు చేసుకున్నారు.? మ్యాచ్ ను తిలకించిన హెూంమంత్రి, ఎంపీలు..ఇండియా-సౌతాఫ్రికా మ్యాచ్ ను హెూం మంత్రి అనిత, ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్.భరత్ కుమార్ వీక్షించారు. ఏసీఏ%--%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య శనివారం జరిగిన మూడో వన్డే మ్యాచ్ ను రాష్ట్ర హెూం మినిస్టర్ వంగలపూడి అనిత, విజయనగరం ఎంపీ కశెట్టి అప్పల నాయుడు, విశాఖపట్నం ఎంపీ ఎమ్.భరత్ కుమార్ , టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి వీక్షించారు. వీరికి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు సాదర స్వాగతం పకారు. అనంతరం వీరంతా కలిసి మ్యాచ్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్‌లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ , స్టేడియం చైర్మన్ ప్రశాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.






# స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం



**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థాయి సంఘ%శీ% సమావేశం నిర్వహించారు.ఈ సందర్భరేగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 257 ప్రధాన అంశాలు, 30 టేబుల్ అజెండాలతో పాటు మొత్తం 287 అంశాలు పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు క్షుణ?ంగా చర్చించి ప్రధాన అజెండాలోని 34 అంశాలను వాయిదా వేయడం జరిగిందని, 13వ అంశం పై సభ్యులు చర్చించిన పిదప సిల్వర్ స్పూన్ రెస్టారెంట్ అంశాన్ని రద్దు పరచామని తెలిపారు. ప్రధాన అజెండాలో 172 నుండి 175 వరకు ఉన్న అంశాలపై సభ్యులు చర్చించి వాటిపై ఎంక్వయిరీ వేయాలని సూచించడమైనదని మేయర్ తెలిపారు. మిగిలిన 222 ప్రధాన అంశాలతో పాటు టేబుల్ అజెండాలోని వున్న 30 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని స్థాయి సంఘం చైర్పర్సన్ తెలిపారు.అలాగే బీచ్ రోడ్ లో ఉన్న అనధికార దుకాణాల నుండి అద్దె వసూలు చేయాలని, టి ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో ఉన్న దుకాణాలు బినామీ పేర్లతో ఉన్నాయన్న సమాచారంతో వాటిపై ఎంక్వయిరీ చేసి బినామీలను తొలగించి ఎవరైతే దుకాణాలు గుత్తకు తీసుకున్నారో వారే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఎ.ఎమ్.ఒ.హెచ్ లు, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్, రెవెన్యూ అధికారులు, జీవీఎంసీ పరిపాలన విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ లోకి పంచాయతీలు..!

**(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)**


GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT
Memo.No. 2999385/G/2025 Date:13.10.2025
Sub:- MA&UD Dept. - Request for Merging of 4 Mandals (ie, Pendurthi, Bheemunipatnam, Anandapuram, and Padmanabham) in Visakhapatnam District to GVMC for comprehensive development - Reg.
Ref:- From the Hon'ble Minister for Social Welfare, Disabled and Senior Citizen Welfare, Sachivalayam & Village Volunteer, Lr.No.135/Min(SW, D&SCW,SBVV)/Peshi/2025, Dt.03.10.2025.
A copy of the reference cited together with its enclosures is sent herewith to the Commissioner & Director of Municipal Administration, and he is requested to examine the proposal as per rules in force and furnish a detailed report along with his specific recommendation to Govt. for taking further necessary action in the matter.
K ESWARI
DEPUTY SECRETARY TO GOVERNMENT
To
The Commissioner & Director of Municipal Administration, AP, Vadderswaram. (w.e)
// FORWARDED :: BY ORDER //
SECTION OFFICER

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో మరికొన్ని ప్రాంతాలు త్వరలో విలీనం కానున్నాయి.దీంతో నగర పరిధి మరింత పెరగనుంది.భవిష్యత్తు దృష్ట్యా సమగ్ర అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలు చేయడం జరిగింది. ఇప్పటికే ఈ ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో ఉంది.నేడో,రేపో ఇది అమలు అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.అటు పారిశ్రామికంగా ఇటు పర్యాటకంగా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతూ ఇతర నగరాలకు పోటీ ఇస్తున్న విశాఖ నగరం త్వరలో అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారబోతుంది అనేది స్పష్టంగా తెలియ వస్తుంది. అనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి మండలాలు నేడో రేపో గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ లో విలీనం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ పరిధి స్థానిక ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి లేఖలు ద్వారా తెలియజేశారు.విశాఖ జిల్లాలో ఇప్పటి వరకు పంచాయతీ పరిధిలో ఉన్న ఈ మండలాలు గ్రేటర్ లోకి కలిపేందుకు ప్రతి పాదనలు సిద్ధమైనట్లు కూడా తెలుస్తోంది.దీనితో పంచాయతీ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలు గ్రేటర్ పరిధిలో వచ్చి అభివృద్ధి దిశ గా పరుగులు పెట్టే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే గ్రేటర్ పరిధి మరింత పెరుగుతుంది.ఇప్పటికే కూటమి సర్కార్ ప్రతి పాదనలు సిద్ధం చేసింది.గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో ప్రస్తుతం 98 వార్డులు ఉన్నాయి.వీటిని నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రాంతాల వారీగా విభజించారు.ఈ వార్డుల మ్యాప్ 2024 నాటికి అందుబాటులో ఉంది.ఇటీవల జీవీఎంసీ పరిధిలోకి 64 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, అధికారికంగా వార్డుల సంఖ్య 98గా కొనసాగుతోంది. ఇప్పుడు తాజా ప్రతిపాదనతో మరికొన్ని ప్రాంతాలు విశాఖ నగర పరిధిలో కలిసి అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.నగర పరిధి విస్తరణ వలన శివారు ప్రాంతాలు కూడా మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికే అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తున్న విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా పరిశ్రమలు ముందుకు వచ్చాయి. ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా చాలామందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.ఇప్పుడు నగరంలో కలవనున్న చివర ప్రాంతాలు కూడా మరింత అభివృద్ధి చెందనున్నాయి.కొత్త ప్రాంతాల విలీనంతో వార్డుల సంఖ్య పెరిగే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉండటంతో విలీన ప్రక్రియ కూడా పూర్తికానున్నట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు విశాఖలో కలిసి ఉన్నట్లు పేరుకే అన్నట్లుగా కొన్ని ప్రాంతాలు ఉన్నాయి.ఇప్పుడు ఈ ప్రాంతాలు కూడా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం ఉంది. జీవీఎంసీ పరిధిలో పూర్తిగా ఈ కొత్త ప్రాంతాలు కలిస్తే ఇక ఆ ప్రాంతాల దశతిరిగినట్టేనని అక్కడ స్థానికులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# అప్పన్న సన్నిధిలో హోంమంత్రి

**విశాఖ సిటీ, డిసెంబర్ 06, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం కుటుంబ సమేతంగా సింహగిరిపై కొలువైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవము శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యక్షేత్రం యొక్క పవిత్రతను ఆస్వాదిస్తూ, ఆమె భక్తి భావంతో స్వామివారి సేవలో పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు దేవస్థానం అధికారులు హోం మంత్రికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్య నిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వాగత ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. వేదపండితుల వేదోచ్చారణలు, నాదస్వర ధ్వనుల మధ్య ఆమెను ప్రత్యేక మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించారు. హోం మంత్రి ఆలయంలోని పవిత్రమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేశారు. అనంతరం నాదస్వర, వేదమంత్రాల నడుమ బేడా మండపం ప్రదక్షిణ చేసి, శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని,అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం, ఆలయ అర్చక స్వాములు, వేదపండితులు నాదస్వర మంగళధ్వనులతో హోం మంత్రికి వేదాశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎన్. సుజాత హోం మంత్రిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి పటము, ప్రసాదాలను అందజేశారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రతిరోజు స్వామివారి నివేదన సమయములో క్యూ లైన్‌లో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం, చిన్న పిల్లలకు పాలు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగానే నేడు హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా పిల్లలకు పాలు, మజ్జిగ పంపిణీ చేశారు. దర్శనం అనంతరం హోం మంత్రి, దేవస్థానం అధికారులు ఈఓ సుజాత, సహాయ కార్య నిర్వహణ అధికారులు కె.తిరుమలేశ్వర్రావ్, వాడ్రేవు రమణమూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి, పర్యవేక్షణ అధికారులు కంచి మూర్తి, రమణ సహకారంతో క్యూ లైన్లలో నిలబడి ఉన్న భక్తులను సందర్శించారు. చిన్నారులకు స్వయంగా పాలను పంపిణీ చేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులతో మమేకమై మాట్లాడిన ఆమె శ్రద్ధ, సేవాభావం అందర్నీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు (హరి), పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు, సునీల్, పీఆర్ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డు లో అంబేద్కర్ కు ఘన నివాళులు

**- ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్**

**ఆరిలోవ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, దళిత రత్న, భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ 70 వ వర్ధంతి 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో 13వ వార్డు ఆరిలోవ, 40 గజాలు, 9వ సచివాలయం రామకృష్ణాపురం లో పైనాపిల్ కాలనీ, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎన్ ఎమ్ కాలనీలో ఉన్న విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడపాటి విక్టర్ , విశాఖ తూర్పు బీసీ సెల్ అధ్యక్షులు బేతా దుర్గారావు, విశాఖ తూర్పు తూర్పు వింగ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, విశాఖ తూర్పు క్రిస్టియన్ సెల్ అధ్యక్షురాలు కొండల విమల, 13వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు సుకి సురేష్, బూత్ వింగ్ అధ్యక్షులు ప్రసంగి వాసు, పాండ్రంకి బంగారు రాజు, కాకర గోవిందు, వంకర బాబురావు, పాండ్రంగి శ్రీను, బెహరా భాగ్యరాజ్, రాపేటి పోలా రావు, కడగల కృష్ణంరాజు, గురజాడ రాము, పప్పు గంగరాజు, మహేష్ రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, వార్డు స్థాయి నాయకులు, వివిధ అనుబంధ సంఘాలు అధ్యక్షులు కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, బూత్ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలు




**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలు విరివిగా చేయవచ్చని ఎన్ వైకేఎస్ ప్రతినిధి లీలాప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఋషికొండ లో ఎంపీపీ స్కూల్ ఆవరణలో గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు ర్యాలీ, శ్రమధాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్లాస్టిక్, చెత్తను ఏరివేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్వైకేఎస్ ప్రతినిధి లీలా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలు పై విద్యార్థులు అవగాహన పెంచుకోవచ్చన్నారు. కార్యకర్తలు బాధ్యతలు, అవకాశాలు గురించి వివరించారు. ఈ ప్రత్యేక సేవా శిభిరంలో గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎన్ఎస్ అధికారి డాక్టర్ లక్ష్మినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు

## క్రీడల్లో రాణించిన క్రీడాకారులు మంచి భవిష్యత్

**- వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి**



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ స్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి అన్నారు. శనివారం ఎ యూ జిమ్నాజియంలో ఏయూ టేబుల్ టెన్నిస్ జట్టు ఇంటర్ యూనివర్శిటికి ఎంపికయిన క్రీడాకారిణిలను ఆచార్య ఎ.పల్లవి అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సౌత్ ఇండియా యూనివర్శిటి మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలు గీతం డీమ్డ్ యూనివర్శిటిలో ఈనెల 8 నుంచి 11 వరకు జరగనున్నాయని. ఈపోటీలకు ఏయూ టేబుల్ టెన్నిస్ మహిళా జట్టు పాల్గొని ఆడనున్నట్లు తెలిపారు.వి.గుణ సంయుక్త, పి భవిత గాయత్రి డిగ్రీ, పీజీ కాలేజ్ ఋషికొండ, ఎం. దీప్తి డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, ఎస్ ఐశ్వర్య. వి.ఉమామాధురి జీవిపి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అటానమస్ క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు. జట్టు మేనేజర్ గా గాయత్రి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మంగళ గౌరి ఉంటారని, ఏయూ ఫ్యాకల్టీ ఉదయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ లో బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

**అక్కయ్యపాలెం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారతరత్న డా. భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.



సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి సంస్థ చైర్మన్.. మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయశాస్త్ర కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా మరియు మహోన్నత సంఘ సంస్కర్తగా డా. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను సీఎండీ కొనియాడారు. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాశ్, ప్రాజెక్ట్స్.. హెచ్.ఆర్.డి డైరెక్టర్ టి. వనజ, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, సీజీఎంలు వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, డి. సుమన్ కళ్యాణి,ఎల్. మహేంద్రనాథ్, ఎస్. రాజాబాబు, పి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు, ఇతర అధికారులు మరియు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## ఖాళీ కో ఆప్షన్ సభ్యుని ఎన్నికకు నోటిఫికేషన్!



**మెరకముడిదాం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మెరకముడిదాం మండలంలో ఖాళీ ఏర్పడిన మండల కోఆప్షన్ ప్రాదేశిక సభ్యుని భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తారీఖున పునః భర్తీకై పరోక్ష ఎన్నిక జరుగనుంది. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి డివి మల్లికార్జునరావు నియమితులైనారు. ఈ ఎన్నికల ప్రాసెస్ లో భాగంగాఈ నెల 7వ తేదీ లోగా ఫారం 2 నోటీసులను గౌరవ మండల ప్రజా పరిషత్ సభ్యులకు అందజేయడం జరుగుతుందని ప్రిసైడింగ్ అధికారి డివి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 6, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోగిశ రామకృష్ణ కోరారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లిమర్ల పట్టణంలోని మొయిద జంక్షన్‌లో శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం 200 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దళిత, గిరిజన వర్గాలకే కాకుండా బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి బీమపల్లి సంధ్యారాణి, అదపాక రాంబాబు, గురుమూర్తి, రవి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

### భోగాపురంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



**భోగాపురం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** కాలువ నిర్మాణ పనుల పేరుతో దళితులపై దాడికి దిగిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం భోగాపురం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టి నిరసనలు తెలియజేశారు. ముంజేరు పంచాయతీ మధుర గ్రామమైన సిద్ధార్థ కాలనీలో మాపై దాడికి దిగి మరి కాలువ నిర్మాణం చేపట్టిన పనులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. కులహీనులమని చెబుతూ మాపై దాడికి దిగిన వారందరినీ అరెస్టు చేయకపోతే నిరాహార దీక్షలు కొనసాగుతాయని దళిత సంఘ నాయకులు పాండ్రంకి వెంకటరావు అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీక్షలు కొనసాగుతాయని దళిత సంఘ నాయకులు పేర్కొన్నారు.

## తెర్లాంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**తెర్లాం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ కర్త దళిత బాంధవుడు డాక్టర్ బి.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ తన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన ఆ మహనీయుని సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అతను చూపే బాటలో పయనించాలని ఆయన సూచించారు. అలాగే రెవెన్యూ అధికార అనధికారులు వీఆర్వోలు సువ్వాడ నరసింహా నాయుడు ముచ్చి తిరుపతిరావు ఆమి టి శ్రీనివాసరావు సుధా పలువురు వీఆర్ఏలు సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# వార్డు సచివాలయాల ప్రక్షాళనకు శ్రీకారం

### - ఆకస్మిక తనిఖీలకు రంగం సిద్ధం - కమిషనర్ నల్లనయ్య 'యాక్షన్' ప్లాన్



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 6: మేజర్ న్యూస్ :** నగరంలో వార్డు సచివాలయాల ప్రక్షాళనకు నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఆకస్మిక తనిఖీలు చేయాలని నిర్ణయించారు. ప్రతిరోజూ ఉదయం నిర్వహించే క్షేత్రస్థాయి పర్యటనల్లో భాగంగా వార్డు సచివాలయాలను కూడా తనిఖీలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుట్టారు. నగరంలో 60 వార్డు సచివాలయాలు ఉన్నాయి. చాలా సచివాలయాల్లో కొన్ని విభాగాలకు చెందిన కార్యదర్శులు సక్రమంగా పనిచేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా ఆయా సచివాలయాల పనితీరు గాడి తప్పిందనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో గాడి తప్పిన సచివాలయాల కార్యదర్శుల పనితీరును గాడిలో పెట్టేందుకు ప్రతిరోజూ సచివాలయాలను సందర్శించాలని నిర్ణయించుకున్నారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడమేకాకుండా కార్యదర్శుల పనితీరుపై కూడా ఆరా తీస్తున్నారు. దీంతో కార్యదర్శులు బెంబేలెత్తుతున్నారు.

**49వ సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి సస్పెన్స్ :** నగరంలోని 49వ సచివాలయాన్ని శనివారం ఉదయం కమిషనర్ నల్లనయ్య తనిఖీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వెల్ఫేర్ కార్యదర్శి పక్కి శివప్రసాద్‌ను సస్పెండ్ చేశారు. బాధ్యతలు సక్రమంగా చేపట్టాలని, విధి నిర్వహణలో బాధ్యతగా ఉండకపోయినా, నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అప్పగించిన పనులు చేయడంతో సచివాలయల్లో అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, తదనుగుణంగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఇద్దరు సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు :** 23వ సచివాలయంలో జనన ధృవీకరణ పత్రం జారీకి సంబంధించి ఖాళీ పత్రం ఇచ్చిన సంఘటనలో ఇద్దరు సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. సచివాలయంలో జనన ధృవీకరణకు సంబంధించి అన్ని వివరాలను నమోదు చేసి, ధృవీకరణ పత్రం జారీ చేయాల్సి ఉండగా, అక్కడ సెక్రటరీలు ఖాళీ పత్రాలను ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కమిషనర్ నల్లనయ్య విచారణకు ఆదేశించారు. దీనిపై సచివాలయాల ఇన్‌ఛార్జ్ పి.సీతారామ మూర్తి విచారణ నిర్వహించి నివేదికను కమిషనర్‌కు అందజేసినట్లు తెలిసింది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**బాడంగి, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** స్థానిక ఎస్సీ కాలనీలోని మండల ప్రజాపరిషత్తు పాఠశాల ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శనివారం గ్రామ సర్పంచ్ కండి రమేష్ పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణకర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని స్మరించుకోవడం గర్వకారణమన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభ్యున్నతికి దారితీసేదని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిపిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని వ్రాసి దేశానికి దిక్సూచి చూపిన మహనీయుడి సేవలను తరం తరాలు స్మరించుకోవాలని, సమానత్వం–సామాజిక న్యాయం సూత్రాలకు కట్టుబడి ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యువతతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై పంజా

- భోగాపురంలో చెరువుగట్లపై నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు
- మొదటగా విద్యుత్ కనెక్షన్లు తొలగించేందుకు ఆదేశాలు



**భోగాపురం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** భోగాపురం మేజర్ పంచాయతీలో చెరువు గట్టుపై ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే గతంలో అనేక మార్లు పంచాయతీ అధికారులు చెరువుగట్లను ఖాళీ చేయించేందుకు పలుమార్లు నోటీసులు అందజేసిన సంగతి తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను



తప్పనిసరిగా పాటించాలని ఉద్దేశంతో అధికారులు ఎట్టకేలకు రంగం సిద్ధం చేశారు. భారీ వర్షాలు వచ్చే క్రమంలో చెరువుగట్లు కోత పడి ఆస్తి, ప్రాణనష్టం సంభవించే పరిస్థితులు ఉండడంతో అధికారులు సైతం దృష్టిసారించారు. భోగాపురం పంచాయతీ పరిధిలో ఉన్న మూడు చెరువు గట్టుపై దుకాణాలు, గృహాలు, వాణిజ్య వ్యాపారాలు సైతం తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పటివరకు విద్యుత్ వాడకానికి ఇచ్చిన ఎన్ఓసీ లను పంచాయతీ అధికారులు రద్దు చేయగా విద్యుత్ అధికారులు సర్వే చేపట్టి విద్యుత్ కనెక్షన్లు తీసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ముందడుగు వేశారు. ఇలా సుమారు 64 మందికి నోటీసులు జారీ చేసినట్లు అధికారులు బహిరంగంగానే చెబుతున్నారు.

విద్యుత్ కనెక్షన్లు తొలగించిన వెంటనే నిర్మాణాలను తక్షణమే ఎవరికి వారుగా తీసుకుంటారో లేదా, యంత్రాలు పెట్టి అధికారులే తీయిస్తారో అన్న విషయాలపై చర్చలు సాగుతున్నాయి. దీనిపై సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జేసీ, ఆర్డీవో సమక్షంలో భోగాపురం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి తదుపరి నిర్ణయానికి ఆదేశాలు జారీ చేసేందుకు ప్రణాళికలు చేపట్టనున్నారు. అద్దగించిన వారిపై సైతం కేసులు పెట్టేందుకు పోలీస్ శాఖ కూడా సమాయత్తమవుతున్నట్లు సమాచారం. ఇక ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# డాక్టర్ బాబాసాహెబ్ అందరివాడు

**– మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్..**




**నరసన్నపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం అంబేద్కర్ జంక్షన్ వద్ద, నరసన్నపేట పార్టీ కార్యాలయం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అందరివాడని, సమాజ నిర్మాణంలో అసమానతలు రూపుమాపేందుకు కృషి చేసిన మహానుభావుడు అని కొని ఆడారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ చింతు రామారావు,రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంకుపల్లి శర్మ , జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, జిల్లా కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాసరావు,ముచ్చ గణేష్ , వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్ మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్, రెంటికోట త్రినాధరావు,మండల ఆర్.టి.ఐ. విభాగం అధ్యక్షులు దుల్ల రమణ,మండల సోషల్ మీడియా అధ్యక్షులు చింతాడ సోమేష్, కుప్పిలి రాంకుమార్, మండల చేనేత విభాగం అధ్యక్షులు మానేం శివ, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, రావాడ అప్పన్నరాజు మండల విప్ వైశ్యరాజు కేశవరాజు, పతివాడ గిరీశ్వరం, వార్డు సభ్యులు ముద్దాడ అప్పలనాయుడు ప్రధాన కార్యదర్శి చింతల సత్యం, పెరుమాళ్ళ తవిటి నాయుడు , సవాలపురపు ఏసు , ఎగాటి రమణ తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ సేవలు మరువలేనివి

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి చిత్తూరు జిల్లా కాణిపాకంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాలజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ సమ సమానత్వ భావనకు కృషిచేసిన మహానుభావుడు అంబేద్కర్ అని, ప్రజలందరికీ సమాన హక్కులను పంచి, అవకాశాలు కల్పించి, భారతదేశ పరిపాలనకు దిక్సూచి లాంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయునికి భారతజాతి మొత్తం ఋణపడి ఉందని, మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన సేవలు మరువలేనివని అన్నారు. చిత్తూరు జిల్లా, కాణిపాకంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, సుగుణమ్మ దంపతులు. ఎమ్మెల్యే తో పాటు కిషోర్ చంద్ర పట్నాయక్, చిట్టి సింహాచలం ఉన్నారు.

## జాతిరత్నం అంబేద్కర్

**: సర్పంచ్ శంకర్**



నరసన్నపేట డిసెంబర్ 6 మేజర్ న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత, నిమ్న,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, అంబేద్కర్ భారత జాతి రత్నమని, భారతదేశ ఘమనానికి రాజ్యాంగం అందించిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ఎస్సీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలు గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

**: మున్సిపల్ చైర్మన్ బళ్ళ.గిరిబాబు**



పలాస, డిసెంబర్ 6, మేజర్ న్యూస్: ప్రపంచ దేశాలు గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అన్నారు.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పలాస లో గల పురపాలక సంఘ కార్యాలయ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు,అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేసి వారిలో ఆత్మ గౌరవాన్ని నింపిన ఘనత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు దక్కిందని అన్నారు.కొన్ని సామాజిక వర్గాలు అభద్రతాభావం, నిరంతరభయంతో జీవనం సాగిస్తున్న రోజుల్లో అంబేద్కర్ వారి అభ్యున్నతికి కృషి చేశారని, మూఢనమ్మకాలు,ఛాందస భావాలు నిర్మూలనకు జ్యోతిరావు పూలే తరువాత అంబేద్కర్ గొప్ప సేవలు అందించారని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు,శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రతినిధి డబ్బీరు.నాగభూషణరావు పట్నాయక్ మున్సిపల్ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలు ఆదర్శప్రాయం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులకు రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శ ప్రాయం అని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆయనను కొనియాడారు.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైసీపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టుగోపి,మున్సిపల్ కౌన్సిలర్లు బెల్లాల శ్రీనివాసరావు, సవర సోమేశ్,పిచ్చుక అజయ్, పలాస మాజీ ఎంపీపీ బత్తిని హేమేశ్వరరావు, వైసీపీ నేతలు మార్పు యుగంధర్,శ్రీహరి,వెంకటరమణ, గౌరో త్యాడి తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి పాఠశాల తనిఖీ చేసిన వైస్ యంపిపి



**కొత్తూరు, డిశంబర్ 06, మేజర్ న్యూస్:** కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధి చీపురుపల్లి ప్రాథమిక పాఠశాల ని మండల వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు శనివారం తనికీ చేశారు.పాఠశాల నిర్వహణ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు భోధన ను పరిశీలించారు. విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు సక్రమంగా సమాధానాలు చెప్పడం తో ఉపాధ్యాయుడ్ని ప్రశంశించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం పట్ల వైస్ యంపిపి ప్రసాదరావు అభినందించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధికి మరింత చేయూత నివ్వాలని ఆయన అన్నారు. ఆయన వెంట కూటమి నేతలు పాల్గొన్నన్నారు.

## సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**నరసన్నపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పసారు వీధి విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఆదివారం (నేడు )ఉదయం 10 గంటలకు సిటిజెన్ వెల్ఫేర్ సొసైటీ నరసన్నపేట వారి ఆధ్వర్యంలో జేమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య క్యాంప్ నిర్వహించబడుతుందని సిటిజన్ ఫోరం ప్రతినిధులు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల రోగాలకు రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ అవకాశాన్ని నరసన్నపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా సూచించారు.



# రాష్ట్ర వైసిపి మహిళ కార్యదర్శిగా పతివాడ వెంకటలక్ష్మి



**ఆరిలోవ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర మహిళ విభాగం కార్యదర్శిగా పతివాడ వెంకటలక్ష్మి నియమించినట్లు నియమితులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీతమ్మధార తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో ఈ పదవి రావడానికి కృషి చేసిన తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవమైన బాధ్యత గల పదవికి సహకారం అందించిన మాజీ మంత్రి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యురాలు,రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎక్కడ వమ్ము చేయకుండా అందరినీ కలుపుకుని పనిచేసి పార్టీ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. వారితో పాటు 10 వ వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు,రవీంద్ర చౌదరి,గురునాయుడు, ఎం.ఎన్. మూర్తి, అబ్దుల్ రావుఫ్,శశికుమార్, రవికుమార్, దేవి,జయశ్రీ, పుణ్యవతి, సత్యవతి,శ్రీదేవి,ఇప్పిలి పార్వతి,జ్యోతి,ధనలక్ష్మి పాల్గొన్నారు.

# గీతంలో డెమ్‌కాన్-25 సదస్సు ముగింపు






**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని జిమ్సర్ ఆసుపత్రి వేదికగా జరుగుతున్న డెమ్‌కాన్-2025 జాతీయ సదస్సు శనివారం ముగిసింది. డిమెన్షియా నివారణ, చికిత్స మరియు అవగాహన కోసం పనిచేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ డిమెన్సియా ఇండియా అలయన్స్ మరియు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(జిమ్సర్) ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, నిమ్ హేన్సు-సెంటర్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్కెడ్ సైన్సెస్, ప్రభుత్వ మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డిమెన్షియా పట్ల అవగాహనతో పాటు బాధితలకు చికిత్స అందించే విస్తృత యంత్రాంగం అవసరమన్నారు. గీతం ఆసుపత్రిని డిమెన్సియా ఫ్రెండ్లీ ఆసుపత్రిగా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలోడిఐఎ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రమణి సుందరం, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు. డెమ్‌కాన్%-%2025 జాతీయ సమావేశాలకు దేశం లోని వైద్యులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, విద్యార్థులు, ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, సంరక్షకులు మరియు వృద్ధుల సంరక్షణ సంస్థలతో సహ దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

# పెదగదిలిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**- హాజరైన ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారతరత్న డా. బాబా సాహెబ్ బీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 12 వ వార్డు పెదగదిలి జంక్షన్ వద్ద టీడీపీ ఎస్సీ సెల్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంవద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహం నకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసి, ఈ దేశానికీ రాజ్యాంగం అందించిన మహా నేత అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితవర్గాలవారికి సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పరిపాలన చేస్తున్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, 12వార్డు క్లస్టర్ ఇంచార్జి గాడి సత్యం, నాయకులు, ఒమ్మి అప్పలరాజు, మద్దిల రాజశేఖర్, ఒమ్మి పోలరావు, ముగడ రాజరావు,గాడు అప్పలనాయుడు, దువ్వి తాతరావు,క్యాటరింగ్ కాకి రాజు,రాగతి అచ్చుతారావు మూది అప్పారావు, పారిపల్లి రామారావు,నల్లా ఈశ్వరరావు పరదేశి ఆనంద్, పాచిపాలా శ్రీను, జ్యోతి, కొండమ్మ, రమణి, ఒమ్మి రాజు,పేపర్ నాయుడు, బాదురు బాలరాజు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీఏ - ఇండియా క్రికెట్ క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ

**రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్ లకు జ్ఞాపికలు అందజేసిన ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్,సెక్రటరీ సానా సతీష్ బాబు**







**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)** విశాఖ మధురవాడ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికా తో మూడో వన్డే తలపడేందుకు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీమ్ కు ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ ప్లేయర్స్ ఓపెనర్ బ్యాట్స్ మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్ లకు ఏసీఏ తరుపున జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్‌లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# సరకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు



**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సరికొత్త మైలురాయిని నెలకొల్పింది. ఈ ఆర్థిక సంవత్సరంలో (2025-26) 249 రోజుల్లోనే 60 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. గతంలో ఇదే మైలు రాయిని చేరుకోవడానికి విశాఖ పోర్టుకు 2024%-%25లో 273 రోజులు మరియు 2023-24లో 275 రోజులు సమయం పట్టింది. ఈ నూతన రికార్డు సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు సామర్థ్యానికి అద్దం పడుతోంది. సరుకు రవాణాలో పోర్టు అవలంభిస్తున్న నూతన విధానాలకు పోర్టు ఉద్యోగుల నిబద్ధత, వినియోగదారుల సంతృప్తి ప్రాంతీయ వాణిజ్య అభివృద్ధి సౌలభ్యం వంటి అంశాలలో పోర్టు పోషిస్తున్న పాత్రను ప్రతిబింబిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యంలో జరుగుతున్న మార్పులు, మౌలికవసతుల సవాళ్లను అధిగమించి, ప్రత్యామ్నాయ సరుకు రవాణా పై దృష్టి సారించి పోర్టు ఈ ఘనతను సాధించింది. మౌలికవసతులను కల్పించడం, వివిధ విభాగాల సమార్థ్యాలను పెంచడం వాణిజ్య భాగస్వాముల సమన్వయంతో పనితీరును నిరంతరం మెరుగుపరచుకోవడం ద్వారా పోర్టు ఈ ఘనతను సాధించింది.రికార్డు సరుకు రవాణా పట్ల పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘనతలో భాగస్వాములైన పోర్టు సిబ్బంది, టెర్మినల్ నిర్వాహకులు, పోర్టు వాణిజ్య భాగస్వాములకు చైర్ పర్సన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ ఘనతను సాధించడం పోర్టు సిబ్బంది అంకిత భావానికి నిదర్శనమని పేర్కొన్నారు. సరుకును శీఘ్రగతిన రవాణా చేయడం పోర్టు వ్యాపార భాగస్వాములకు పోర్టు పై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. నాణ్యామైన సేవలు అందించడంతో పాటు పోర్టు సామర్థ్యాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేయడం మౌలిక వసతులను అభివృద్ధి పరచడం వంటి కార్యకలాపాల కొనసాగింపుతో పాటు పోర్టు డిజిటలైజేషన్ గ్రీన్ పోర్టు కార్యకలాపాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.

విశాఖపట్నం పోర్టు ఈ ఏడాది 90 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా లక్ష్యాన్ని నిర్ధేశించుకుంది. అతి తక్కువ సమయంలో సాధించిన 60 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా, పోర్టు బృందం లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ఉత్సాహాన్ని ఇవ్వనుంది.




# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఎమ్మెల్యే ఆగ్రహం



**అచ్చుతాపురం, డీసంబర్ 6, మేజర్‌న్యూస్:** యలమంచిలిలో రేషన్ బియ్యం యదేచ్ఛగా అక్రమ రవాణా జరగడంపై ఎమ్మెల్యే లరిసుందరపు విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఓ రైస్ మిల్లు వద్ద అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం బస్తాలను జనసేన నాయకులు గుర్తించి ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆయన రైస్ మిల్లు వద్దకు వచ్చి యజమానిని నిలదీశారు. దీనిపై కేసు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, నవయుగ వైతాళికుడు, సాంఘిక విప్లవకారుడు, స్త్రీ జాతి రక్షకుడు, బోధిసత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పట్టణంలో గల భీముని గుమ్మం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ భారత భాగ్య విధాత బాబాసాహెబ్ జీవితం కార్యాచరణ ఎవరు? ఆయన ఏం చేశారు?గంటా మనోహర్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూలపేట గ్రామంలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్



**మునగపాక, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా, మరియు గ్రామ వీధిలో సిమెంట్ రోడ్డు పక్కన ఏపుగా ఎదిగిన పిచ్చి తుప్పలకు గడ్డి మొక్కలకు శనివారం సర్పంచ్ బీసెట్టి గంగ అప్పలనాయుడు దగ్గరుండి పంచాయతీ కార్మికులతో గడ్డి మందు పిచికారి చేయించారు, మట్టిదిబ్బలను తొలగించారు, ఈ సందర్భంగా సర్పంచ్ గంగ అప్పల నాయుడు మాట్లాడుతూ మా పాలకవర్గం పారిశుధ్యంతోపాటు, త్రాగునీరు, వీధిలైట్లపై, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, వార్డు మెంబర్లు ఎల్లపు హైమావతి, ఆడారి సత్యనారాయణ , కాండ్రేగుల నాగేశ్వరరావు, శరగడం నాగేశ్వరరావు, బొడ్డేడ ఆదికుమార్ కాండ్రేగుల గోవిందా, ఎల్లపు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక హబ్‌గా మాకవరపాలెం



- రూ. 1234 కోట్ల భారీ పెట్టుబడితో డోజ్కో ప్రాజెక్టు - 150 ఎకరాల్లో ఎర్త్‌మూవింగ్ పరికరాల తయారీ యూనిట్ - స్పీకర్‌ను కలిసిన డోజ్కో కంపెనీ డైరెక్టర్లు

: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం డిసెంబర్ 6 మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మారబోతోందని, ముఖ్యంగా మాకవరపాలెం ప్రాంతం పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు నర్సీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో డోజ్కో కంపెనీ డైరెక్టర్లు ఆర్.కె. బంగూరు, ఎన్.జి. బంగూరు స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో భారీ ఎర్త్‌మూవింగ్ పరికరాలు మరియు విడిభాగాల తయారీ యూనిట్‌ను స్థాపించేందుకు ప్రముఖ సంస్థ డోజ్కో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కంపెనీ ప్రతినిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో సమావేశమై ప్రాజెక్టు వివరాలను చర్చించారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం వద్ద సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 1234 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే 100 ఎకరాలకు జీవో జారీ చేయగా, మిగిలిన 50 ఎకరాలకు త్వరలోనే అనుమతులు రానున్నాయని ఈ సందర్భంగా చర్చించారు. నర్సీపట్నం ప్రాంతంలో ఇంతటి భారీ కంపెనీ ఏర్పాటుకు సహకరించి, స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి డోజ్కో డైరెక్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈ భారీ పరిశ్రమ రాకతో మాకవరపాలెం ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోజ్కో జనరల్ మేనేజర్ ఎం. చంద్రశేఖర్ గారు, ఆర్డీవో వి.వి. రమణ, తాసిల్దార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు పంచాయతీల స్మశాన వాటిక లో నుంచి ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులు ఆపాలి

- రెండు పంచాయతీల గ్రామ ప్రజల ఆవేదనను ప్రజాప్రతినిధులు గుర్తించి ఆలోచన మార్చుకోవాలి
- రెండు పంచాయతీలకు సంబంధించిన స్మశానవాటికులో రోడ్డు పనులు ఆఫ్ చేయాలి మా పంచాయతీలో ఉన్న స్మశానంలో
- రోడ్డు మాకు అవసరం లేదు గ్రామ ప్రజలు ప్రజల యొక్క తీసుకొని రోడ్డు నిర్మాణం చేయాలి



**అచ్చుతాపురం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో మండల కేంద్రమైన అచ్యుతాపురం మోసయ్యపేట పంచాయతీలకు సంబంధించి రెండు పంచాయతీలు కలిసి ముంబై ఎన్నో సంవత్సరాల నుంచి స్మశాన వాటిక కలిసి ఉంది మోసయ్యపేట మార్కెట్ సమీపంలో గల స్మశానవాటుకు బడి రోడ్డు నిర్మాణం ఆపాలి అంటూ రెండు పంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ స్మశాన వాటిక ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ ఉందని ఎప్పుడు లేని విధంగా కొంతమంది రాజకీయ నాయకులకు ఉపయోగపడే విధంగా ప్రహరీ గోడలు తీసేసి ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు వారి స్వార్థం కోసం ఇందులో బడి రోడ్ నిర్మాణపరిచేస్తున్నారని అన్నారు కొన్ని రోజులకు రోజుల్లో మనిషి చనిపోతే కొన్ని రోజులకుమనిషికి అంత్యక్రియలు చేయడానికి కూడా ఇబ్బందులు కలిగే రోజులను ఈ రాజకీయ నాయకులు తీసుకువచ్చే విధంగా స్థానిక నాయకులు తయారయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అచ్యుతాపురం మోసయ్యపేట గ్రామ ప్రజలు పెద్దలు యువకులు ఈ రోడ్డు పనులను ఆపుచేసి మా గ్రామాల స్మశాన వాటికను పడగొట్టిన గోడలను యధావిధిగా కట్టేయాలని ఈ రోడ్డు నిర్మాణ పనులు వెనక తగ్గకపోతే రెండు పంచాయతీలు నుండి ప్రజలు నిరసన వ్యక్తం చేస్తారని వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు దీనిపై స్పందించి వీళ్ళిచ్చిన ఫిర్యాదులను పరిగణం లోకి పరిగణం లోకితీసుకొని స్థానిక ఎమ్మార్వో అందజేసిన వినత పత్రంపై ఆలోచించి రోడ్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మా భూములకు రక్షణ కల్పించండి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ముసిడిపల్లి గ్రామస్తులు నిరసన




**దేవరాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని కె.ఎం పాలెం గ్రామానికి చెందిన కణితి అర్జునరావు నుంచి మాకు, మా భూములకు రక్షణ కల్పించాలని ముసిడిపల్లి గ్రామ బడుగు, బలహీన వర్గాల కులస్తులు తహసీల్దార్, ఎస్సైలను వేడుకున్నారు. ఈ మేరకు బడుగు బలహీన కులస్తులు శనివారం తహసీల్దార్ పి. లక్ష్మీదేవికి వినతి పత్రం అందించి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముసిడిపల్లి గ్రామ రెవిన్యూలో గత 40 ఏళ్ల కిందట ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం కొంత మెట్టు, పల్లం భూములను మా గ్రామానికి చెందిన బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు సర్వేనెంబర్ 575/4, 578/3, 583/4, 583 /3.4 మెట్టు, పల్లం భూములు కేటాయించారన్నారు. అప్పటి నుంచి నేటి వరకు తమ భూములు తామే సాగు చేసుకుంటున్నామని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. అందులో ఎస్సీ కులానికి చెందిన కణితి దండేష్ వాళ్ల వాటా దారులందరూ 18-8-2004లో అదే కులానికి చెందిన రాయి బుచ్చమ్మ అనే వ్యక్తికి సర్వే నెంబరు 578/3 లో 63 సెంట్లు భూమిని అమ్మేశారన్నారు. ఆ భూమిని అమ్ముకున్న వ్యక్తి దండేష్ వారసుడు కణితి అర్జునరావు యాత కులస్తులు సాగులో ఉన్న సర్వే నెంబరు 578/4లో ఉన్న భూమిని ఆక్రమణకు ప్రయత్నిస్తుండగా దాన్ని అడ్డుకోవడంతో యాత కులస్తులపై పోలీస్ స్టేషన్లో అట్రాసిటీ కింద తప్పుడు కేసులు పెట్టి మానసికంగా హింసించడమే కాకుండా పలు విధాలుగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. దీనిపై మండల అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ముసిడిపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.




## మహిళ కండక్టర్‌కు ఆర్ధిక సహాయం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఏ పి ఎస్ ఆర్టీసీలో పనిచేస్తూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఇంటికే పరిమితమైన పాలకొండ ఆర్టిసి డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎన్.దుర్గాకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శనివారం ఆర్థిక సహాయం 50 వేల రూపాయలను ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి భాసూరు కృష్ణమూర్తి మరియు డిపో నాయకులు నేరుగా ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందించారు. ఆరోగ్యంపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు డిపో నాయకులు మహిళ కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ప్రతి శనివారం హ్యాపీ డే

**- విద్యార్థులలో ఆరోగ్యంతో పాటు ఆనందం - మన్యం డాన్స్ ద్వారా నిరోధక శక్తి పెంపు, బిడియం మాయం**

**- మన్యం డాన్స్ తో విద్యార్థులు-ఉపాధ్యాయుల మధ్య అనుబంధం ఏర్పడుతుంది : జిల్లా కలెక్టర్ డా ఎన్.ప్రభాకర రెడ్డి**



**సీతానగరం, డిసెంబర్ 06 (మేజర్ న్యూస్) :** విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచడానికి, భయాన్ని తొలగించడానికి ఒక వినూత్న కార్యక్రమే మన్యం డాన్స్ ని జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం మరియు నైపుణ్యాల అభివ ృద్ధిని లక్ష్యంగా చేసుకుని, ప్రతి శనివారం ఉదయం 'హ్యాపీ డే' కార్యక్రమాన్ని నిర్వహించాలని, పిల్లలు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధం తద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని శనివారం పార్వతీపురం జోగేంపేట పాఠశాల పర్యటనలో అన్నారు. మన్యం డాన్స్' కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నృత్యం, వ్యాయామం ద్వారా విద్యార్థులలో రోగ నిరోధక శక్తిని మెరుగుపరచడం, చురుకుదనం విద్యార్థులు ఉల్లాసంగా, చురుకుగా ఉంటూ, పాఠశాల కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేలా చేయడం. బిడియం,



భయం పోగొట్టి, నైపుణ్యాలు పెరిగేలా ప్రోత్సహించడం. 'ఆడుతూ పాడుతూ సంతోషంగా' గడిపేలా చేసి, పాఠశాల వాతావరణం లి'హ్యాపీ ప్లేస్'లిగా అనిపించేలా చూడటం. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంతోషంగా గడపడం వల్ల వారి మధ్య అనుబంధం మరింత బలపడుతుంది.?ప్రతి శనివారం ఉదయం ప్రేయర్ సమయంలో ఈ 'మన్యం డాన్స్' కార్యక్రమం కొనసాగుతుందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు దీనిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి యశ్వంత్ రెడ్డి.స్వఛ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ బొమ్మనాయిని లక్ష్మణరావు.ఎంఈఓ జి.సూర్యదేముడు తాసిల్దార్ జై ప్రసన్నకుమార్. ఎంపీడీవో ఎంఎల్ ప్రసాద్. ప్రిన్సిపల్ డి రాజారావు . వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వరరావు. జె.సంధ్య, ధర్మారావు, సింహాచలం తో పాటు ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం

**- పాలకొండ శాసనసభ్యులు జయకృష్ణ**



**పాలకొండ (మేజర్ న్యూస్) :** పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ తమ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల కోసం ప్రత్యేకంగా ప్రజాసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వారం జరిగే ఈ కార్యక్రమానికి ఈరోజు కూడా స్థానిక ప్రజలు వచ్చారు.ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్వయంగా 'జనవాణి' కార్యక్రమంలో పాల్గొని, నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలు మరియు అభ్యర్థనలను నేరుగా స్వీకరించారు.ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ఇబ్బందులు, అభ్యర్థనలకు సంబంధించి సమగ్ర పరిష్కారం అందించేందుకు ఎమ్మెల్యే జయకృష్ణ తక్షణమే చర్యలు చేపట్టారు. సమస్యల తీవ్రతను బట్టి, సంబంధిత నిర్వాహక అధికారులతో ఆయన అక్కడికక్కడే సంప్రదింపులు జరిపారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయా లని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గర్భన సత్తిబాబు, గంట సంతోష్, జాడ శ్రీధర్, వాకముడి అనిల్, కొండదాడి రాజేష్ పాల్గొన్నారు.

## ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌ను అభినందించిన వీరేష్ చంద్రదేవ్

**- చైర్మన్ ఫకీరునాయుడును అభినందించిన వీరేష్ చంద్రదేవ్**

**- పాల్గొన్న అక్కేన మధు, అంబటి రాంబాబు, డాక్టర్ పారినాయుడు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు కోదండ రామ స్వామి ఆలయాల నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మార్కొండ ఫకీరు నాయుడు ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ శనివారం అభినందించారు. ఈ మేరకు తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో నూతన ట్రస్ట్ బోర్డుగా బాధ్యతలు చేపట్టిన మార్కొండ పకీరునాయుడుతో పాటు పాలక మండలి సభ్యులకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు అభినందించారు. తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు శ్రీ కోదండరామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంకు తనను ఆహ్వానించి నప్పటికీ అని వారి కారణాలవలన రాలేకపోయానని ఈసందరరేగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్ తెలియజేశారు.తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభి వ ృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఫకీరునాయుడుతో పాటు పాలక మండలి సభ్యులు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు), తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నీలి ఆకాశము ఉన్నంత వరకు అంబేద్కర్ పేరు చిరస్థాయిగా ఉంటుంది

**- నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**పార్వతీపురం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** భూమి ఆకాశం ఉన్నంతకాలం బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరు శాశ్వతంగా నిలిచి ఉంటుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పార్వతీపురంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జై భీమ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని భారతీయులు ముఖ్యంగా ఓబీసీల గుండె చప్పుడు అని స్పష్టం చేశారు. ప్రపంచంలో అంబేద్కర్ లాంటి వ్యక్తి లేరని తెలిపారు. చాలామంది ప్రముఖులు పుడతారు చనిపోతారు కానీ అంబేద్కర్ మరణించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతదేశాన్ని సమగ్రంగా నడిపిస్తోందని వెల్లడించారు. సమాజంలో ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే లభిస్తోందన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఉద్యమం చేయాలన్నా అంబేద్కర్ రాజ్యాంగంలోని నినాదాలే ఆయుధాలుగా మారుతున్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనా విధానమే భావి తరాలకు మార్గదర్శకం : సాల హరిబాబు



**సీతానగరం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానం భావి తరాలకు మార్గదర్శకం అనీ టిడిపి నాయకులు సాల హరిబాబు అన్నారు. శనివారం డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గ్రామంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అనుగుణంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల ద్వారా రాజ్యాంగం ఫలాలు అందరికీ అందుతుందని ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా పొందుతున్న ప్రయోజనాలు భారత ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేను అణగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలని ఆశించిన రాజ్యాంగ రచన నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పెదభోగిలా పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ అరవింద్. మాజీ సర్పంచ్ బుడితి శ్రీధర్ (శ్రీను). టిడిపి పార్టీ నాయకులు జొన్నాడ గరికయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి వలసలో నగర సంకీర్తన కార్యక్రమం



**తెర్లాం, డిసెంబరు 5 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని టెక్కలి వలస గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం మాసాంతరం జరిగే నగర సంకీర్తన కార్యక్రమంలో ఎన్.బూర్జవలస గీతా శ్రమ నిర్వాహకులు స్వామీజీ భక్తులచే పలు రకాల పూజలు నిర్వహిం చారు. నగర సంకీర్తనలో పాల్గొన్న యువతను సాదరంగా ఆహ్వానించి వారిచేత అన్న సమారాధన కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పలుగ్రామాల భక్తులు పండిత పామరులను ఉచిత రీతన గౌరవించి సత్కరించారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు అందరూ సహకరించారు.

## విద్యార్థులు అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులు వారి విద్యాభ్యాసన ప్రక్రియలో పట్టుదలతో కష్టపడి చదవడంలో భారత్ రత్న ,రాజ్యాంగ శిల్పి,విద్యావేత్త డాక్టర్ బిఅర్ అంబెడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యావంతులు కావాలని నాయుడు వలస ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జెసి రాజు కోరారు. శనివారం పాఠశాలలో డాక్టర్ బి అర్ అంబెడ్కర్ 69వ వర్ధంతిని విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించారు. అంబెడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ ప్రపంచ విజ్ఞానిగా ప్రఖ్యాతి గాంచి ప్రపంచానికి ఆదర్శనీయుడయ్యారన్నారు. భారత దేశ రచనా సంఘం అధ్యక్షునిగా, మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన కృషి, దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. సమాజంలో ఉన్న ప్రతివారికీ ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. విద్యార్థులు అంబెడ్కర్ విద్యను ,విజ్ఞానాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్ధులతో పాటు ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – జ్వరం వచ్చిన వెంటనే పీహెచ్‌సీకి రావాలి



**రామభద్రపురం, డిసెంబరు 6 (మేజర్ న్యూస్) :** ఇటీవల కాలంలో వ్యాపిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలు అప్రమత్తం 'ఉండాలని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారులు లక్ష్మీ, దిలీప్ కుమార్ లు సూచించారు. మండల పిహెచ్సీ కార్యాలయంలో శుక్రవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ నల్లి కరవడం వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఇది వచ్చిన వెంటనే జ్వరం అధికంగా ఉంటుందని, తల నొప్పి, కండరాలు, ఒళ్లుపట్టేడం ఈ వ్యాధి లక్షణాల్లో ఉన్నాయన్నారు. గడ్డి పొదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ వ్యాధి రావడానికి అవకాశం ఉందని, ఈ నల్లి కుట్టిన దగ్గర నల్ల వ చ్చ ఏర్పడుతుందని, ప్రజలు ఈ వ్యాధిపై గాబరా పడకుండా మందులు వాడాలని, అందుకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జ్వరలో రెండు రోజుల్లో తగ్గకపోతే తనిఖీలు నిర్వహించుకోవాలని, అలసత్వం చేయడం ద్వారా ప్రమాదం ముదిరే అవకాశం ఉందని హెచ్చరించారు. దీనిపై ఆశా వర్కర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేశామని, మండల స్థాయి అధికారులతో ఒక అవగాహనా సదస్సు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయనున్నామని తెలిపారు. అలాగే వ్యవసాయ పనులు చేసేవారు అన్ని జాగ్రత్తలు తీస ఎకోవాలని, ముఖ్యంగా చేతికి బ్లౌజులు వేసుకోవాలన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం

**బొబ్బిలి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త రాజనీతిజ్ఞుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కార్యక్రమాన్ని బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి తారకరామ కాలనీ లో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ప్రజలు ప్రాథమిక హక్కులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు తీవ్ర విఘాతం కలిగించడమే కాకుండా, రాజ్యాంగ మనుగడకు, దేశ సమగ్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.



భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అణగారిన వర్గాలకు అందించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని. ఇప్పటికి దళిత మైనారిటీ గిరిజనులపై హత్యలు హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం వలన అనగారిన వర్గాలపై దాడులు మరింత ఎక్కువ అయ్యాయని. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి మోడీ. అమిత్షాలు కంకణం కట్టుకున్నారని. గిరిజనుల సంపద అయినటువంటి అటవీ భూముల్లో ఉన్నటువంటి అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేయడానికి ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని అన్నారు. మన దేశంపై బాంబుదాడులు చేస్తున్న తీవ్రవాదులను పట్టుకుని వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్న పాలకులు. మన భారతదేశ పౌరులు అయినటువంటి మావోయిస్టులు తుపాకీ వీడి చర్చలకు వస్తామని చెప్పిన అవేవీ పట్టించుకోకుండా అడవుల నుండి గిరిజనులను పూర్తిగా తరిమివేసి అపారమైన కనిజ సంపదను దోచుకోవడానికి అర్బన్ లక్సలైట్ల పేరుతో అమాయకపు గిరిజనులను చంపుతున్నారని అన్నారు.

ఇప్పటికైనా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడం కోసం ప్రజలందరూ భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునకాల శ్రీనివాస్. కోట అప్పన్న. దళిత హక్కుల పోరాట సమితి బొబ్బిలి పట్టణ కార్యదర్శి గొల్లపల్లి తౌడు. సిపిఐ పట్టణ నాయకులు నాయకులు పొడుగు అశోక్. పులుసు వెంకట సత్యనారాయణ. పాలూరి కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి తోటల్లో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం





**పూసపాటిరేగ, డిసెంబరు 06, మేజర్ న్యూస్ :** అంతర్ పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని ఆర్జించవచ్చునని ఉద్యాన వన శాఖ అధికారిని ఉమా భరణి అన్నారు. మండలంలో వెంపడం గ్రామంలో కొబ్బరిలో బహుళ పంటల సాగు విధానం పై రైతు శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బి ఉమా భరణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, మార్కెట్ ఒడిదుడుకుల సమయంలో ఒకే పంటపై ఆధారపడకుండా, రైతుల ఆదాయాన్ని పెంచడానికి అంతర్ పంటలు అత్యుత్తమ పద్ధతి అని వివరించారు. అనకాపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త ఎన్ భారతీ రైతులకు క అంతర్ పంటలు వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. అవి కొబ్బరి చెట్ల మధ్య సాగుచేసే అనుకూల పంటలు: కోకో, మిరియాలు, అరటి, పసుపు, అల్లం, కూరగాయలు. మట్టి పరీక్షల ప్రాముఖ్యత మరియు సమతుల్య ఎరువుల వినియోగం. నీటి సంరక్షణ పద్ధతులు–డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్. రైతులు వివిధ రకాల కీటకాలు, తెగుల నుంచి సమగ్ర నియంత్రణ (ఐపిఎం) ఎలా పాటించాలో రైతులు శాస్త్రవేత్తని అడిగి తెలుసుకున్నారు. రైతులు సామూహికంగా కృషి చేస్తే తల్లదోమవ ఉధృతి తగ్గించవచ్చు అని వివరించడం జరిగింది. క్షేత్ర పర్యటన లో వివిధ కూరగాయలు మరియు ఉద్యాన పంటలు పరిశీలించి సాగు విధానం లో మెళకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నింటి కుమార్, ఉద్యాన రైతులు మరియు ఆర్ ఎస్ కె సిబ్బంది భాను, ఎర్రయ్యబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకై

## అందరం కలిసికట్టుగా పోరాడుదాం : పట్టణ సిఐ సతీష్ కుమార్

**బొబ్బిలి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత మాజీ న్యాయశాఖ మాత్యులు, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,69 వ వర్ధంతి కార్యక్రమం బొబ్బిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సతీష్ కుమార్ హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అందరూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ కే సతీష్ కుమార్ మాట్లాడుతూ, భారతదేశంలో మనందరం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూ, అందరూ సమానంగా, సోదరుభావంగా, కులమత బేధాలు లేకుండా, జీవిస్తున్నాము అంటే, అది కేవలం భారత రాజ్యాంగం ద్వారానే సాధ్యమైందని, అటువంటి మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి మనకు అందించినటువంటి గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.అలాంటి మహానుభావుడు యొక్క వర్ధంతి వేడుకలు మనం జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. అంబేద్కర్ యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న ప్రజలందరూ సోదర భావంతో, ఐకమత్యంతో మెలగాలనే సంకల్పం ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే నెరవేరుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొద్దాన అప్పారావు మరియు ప్రజా సంకల్ప వేదిక మానవ హక్కుల విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోన మానస కూడా మాట్లాడుతూ, ఆయన జీవితం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని



పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గర్భిణీలకు మరియు రోగులకు పళ్ళు మరియు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిశంకర్, డాక్టర్ రాజా రమేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొద్దాన అప్పారావు, రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ చదలవాడ సత్యనారాయణ,సీనియర్ పాత్రికేయులు పొట్నూరు రాజ్ కిరణ్,ఎమ్మార్పీఎస్ బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ రాము,ఎమ్మార్పీఎస్ నాయకులు కింతలి చిన్న, కింతలి చంటి,కింతల శ్రీను, కింతల్ పవన్,మురళి,ప్రజా సంకల్ప వేదిక మానవ హక్కుల విభాగం జిల్లా అధ్యక్షురాలు గోన మానస,సభ్యులు బిగులు లక్ష్మీ,చీమల గౌరీ,దిబ్బ కళ్యాణ్,బంగారి కిషోర్, మదర్ తెరిసా ట్రస్ట్ క్లైవ్ కూపర్, ఆసుపత్రి సిబ్బంది మరియు అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**తెర్లాం డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** అప్పలమ్మ పేట గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీఎస్ కేకే రంగారావు (బేబీ నాయన) శనివారం శంకుస్థాపన చేశారు. ఉపాధి మరియు ఆర్ జి ఎస్ ఏ నిధులు 32 లక్షలు తో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబి నాయన మాట్లాడుతూ పల్లెలు పచ్చగా ఉండాలని పరిశుభ్రతగా ఆహ్లాదకరమైన వాతావరణతో ఉండాలని కూటమి ప్రభుత్వం ఈరోజు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోతుందని ఆయన అన్నారు .గత కొన్నేలుగా పంచాయతీ భవనం లేక కార్యకలాపాలకు ఎన్నో ఇబ్బందులు పడుతున్న మీకు ఇకమీదట ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు జరుపుకోవచ్చునని పంచాయతీ కార్యాలయ సిబ్బందికి తెలియజేశారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ఇప్పటికే ప్రజలు గ్రహించారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సామాన్యుడికి ఎన్నో విధాలుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వస్తున్న ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని ఆయన సగర్భంగా తెలిపారు.



ఈ సందర్భంగా బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణం పై పలు రకాల సూచనలు సలహాలు అందించారు. అలాగే పెరుమాలి కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కుచ్చర్లపాటి వెంకట జగ్గ రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ గురవాన పార్వతి ప్రతినిధి సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు శంకరరావు కరణం రమేష్ మర్రాపు యుగంధర్ అప్పలమ్మపేట గ్రామ పెద్దలు బేవర సూర్యనారాయణ బాలకృష్ణ నాయుడు బెవర స్వామి నాయుడు పాలవలస సత్యం నాయుడు కలిసెట్టి నాగభూషణరావు సన్యాసినాయుడు సాకేటి సింహాచలం పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన





**మెంటాడ, మేజర్ న్యూస్ :** జిల్లా డిఎమ్&హెచ్ఓ డా. జీవన్ రాణి ఆదేశాల మేరకు ఆర్బిఎస్కె విభాగం నుంచి క్లినికల్ సైకాలజిస్ట్ ఉదయ్, శ్రీనివాసుల ఆధ్వర్యంలో మెంటాడ జెడ్పీహెచ్ స్కూలులో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలపై లైంగిక దాడులు ఎలా జరిగాయి, అవి ఎలా నివారించాలి, అలాగే పాక్సో చట్టం పిఓసియస్ఓ ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించారు. దీనితో పాటు మండల కేంద్రంలోని మెంటాడ హైస్కూల్లో జిల్లా, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఆడపిల్లలపై పెరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టం చేశారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల దృష్ట్యా పాఠశాలలు, తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశానికి మండల విద్యా అధికారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, పోలీసు శాఖ ప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల భద్రత కోసం ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ సెషన్లు, సీసీ కెమెరా మానిటరింగ్‌ను తప్పనిసరి చేయాలని ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఎంపీడీఓ పప్పు సుదర్శన్ మాట్లాడుతూ “ఆడపిల్లలపై దాడులు పెరుగుతున్న సందరరేలో ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకోవాలి. పాఠశాలలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కలిసి పనిచేస్తేనే ఇలాంటి ఘటనలను అరికట్టగలం. ప్రతి సంఘటనను వెంటనే పోలీసులకు తెలియజేయాలని” అన్నారు. పాఠశాలల్లో ‘గుడ్ టచ్-బ్యాడ్ టచ్’ వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, హెల్ప్‌లైన్ నంబర్లను పిల్లలకు తెలియజేయాలని అధికారులు సూచించారు. విద్యార్థులు తమ హక్కులను ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పించారు. సమావేశంలో పాఠశాల గదులు, భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించి తక్షణం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ కె. మోహన్‌రావు, ఆంధ్ర ఎస్సై కె.సీతారాం, మెంటాడ పిహెచ్‌సి డాక్టర్ జి.కల్పన, సిహెచ్‌ఓ సత్యనారాయణ, మేడిపల్లి హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు ఏ.ఎన్.యమ్ సంతోషి ఆసుపత్రి సిబ్బంది గ్రామస్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకులు.. ఎన్జీవో నాయకులు : ఏపీ ఎన్జీవో అధ్యక్షునిగా కొమ్మూరు

**భోగాపురం, డిసెంబర్ 6: మేజర్ న్యూస్ :** రాజకీయానికి రంగులు పూసే నేటి రోజుల్లో.. నిస్వార్థ రాజకీయానికి నిలువుటద్దంగా మారింది ఏపీ ఎన్జీవో భోగాపురం తాలూకా యూనిట్. ఏటికేడాది సంఘం బలపడుతూ ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందిస్తూ నాయకత్వాన్ని నమ్మిన ప్రతి ఉద్యోగికి భరోసా కల్పించడమే ఏపీ ఎన్జీవో ముఖ్య ఉద్దేశం. ఏపీ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం భోగాపురం తాలూకా యూనిట్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల షెడ్యూల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియలో ఈరోజు సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి ఎల్.అప్పలనాయుడు, సహాయ ఎన్నికల అధికారి, ఎం.అప్పలస్వామి ప్రకటించారు. నూతన ప్రెసిడెంట్ గా కొమ్మూరు దుర్గారావు (మెడికల్), అసోసియేట్ ప్రెసిడెంటుగా సి. హెచ్. సత్యనారాయణ, (మెడికల్)ఎన్నికయ్యారు.



ఉపాధ్యక్షులుగా కె.సునీల(ట్రజరి), ఎన్.రవికుమార్ (రెవిన్యూ), డి.రవికుమార్ (జి.ఎస్.డబల్యూ.ఎస్), పి.కృష్ణ వేణి (మహిళా ఉపాధ్యక్షురాలు) (మెడికల్), కార్యదర్శిగా సిహెచ్.అప్పల నాయుడు (పంచాయతీ రాజ్), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏం.హేమంత్ కుమార్(గ్రామీణ నీటిసరఫరా విభాగం), జాయింటు సెక్రటరీలు వై.సత్యనారాయణ,వై స్వాతి, షేక్ మౌలాలి (ఇరిగేషన్ శాఖ), టి.సౌజన్య సాహితీ (మహిళా), కోశాధికారిగా కే.చిన్నారావు (పంచాయతీ రాజ్ శాఖ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మూరు దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పిఆర్సి మంజూరు చెయ్యాలని, ఐ.ఆర్ ప్రకటించాలని, పెండింగ్ భత్యాలు క్లియర్ చెయ్యాలని ఇలా తదితర సమస్యలపై నిరంతరం సుదీర్ఘ పోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్, డి.వి.రమణ ఆదేశాలతో ప్రతి కార్యాచరణను విజయవంతం చేయాలని కోరారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో



**మెరకముడిదాం డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మెరకముడిదాం మండల రెవెన్యూ అధికారిని ఆకుల సులోచన రాణి గ్రామ సచివాలయాల పర్యవేక్షణకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వారంలో నాలుగు సచివాలయాల సందర్శన చేయాలన్న కలెక్టర్ ఆదేశాలతో ఎమ్మార్వో సులోచన రాణి ఊటపల్లి, సోమలింగాపురం, బుధరాయవలస గ్రామ సచివాలయాలను సందర్శించి సిబ్బంది పనితీరును, వారు మెయింటైన్ చేస్తున్న రికార్డులు, హాజరపట్టెను, సిబ్బంది మూమెంట్ రిజిస్టర్లు, జి యస్ డబ్ల్యూ లాగిన్ లో ఉన్న పెండింగ్ అర్జీలపై విచారణ జరిపి తదుపరి చర్యలు గురించి వారికి తెలియజేయడం జరిగింది.

# ఉద్యానవన పంటలపై రైతుల దృష్టి సారించాలి

**– ఉద్యానవనశాఖా అధికారి పి.మోహన్ కృష్ణ పిలుపు**



**తెర్లాం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి సారించాలని ఉద్యాన వన శాఖ అధికారి పి.మోహన్‌కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం పలు గ్రామాల్లో రైతులు సాగుచేసిన ఉద్యానవన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా ఆయిల్ ఫామ్ కూరగాయలు వంటి పంటలు వేసుకుంటే అధిక దిగుబడులతో పాటు అదికాదాయాన్ని చవి చూడవచ్చును అన్నారు .అలాగే రైతులకు ఉద్యాన శాఖ నుండి ప్రభుత్వ పథకాలు రాయితీలు అందిస్తున్న విషయాన్ని కూడా గ్రహించాలన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో టమాటా ఆయిల్ ఫామ్ వేసుకున్న రైతులు సద్వినియం సద్వినియోగం చేసుకుంటున్న సంగతి తెలిసిందేనని అన్నారు అందుకు ఆయా పంటలపై రైతులకు మెలకువలు సాగు పద్ధతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వి.చిన్నయ్యపేట సచివాలయం ఎంపీఈఓ వాడాడ సాయికుమార్ ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి

**– కలెక్టర్ ఎస్.సుదర్శన్ రెడ్డి**



**కొత్తవలస డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** మండలంలోని మంగళ పాలెం గ్రామంలో గల గురుదేవా చారిటబుల్ ట్రస్టులో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయనగరం కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి విచ్చేశారు. ముందుగా ట్రస్టను సందర్శించి అక్కడ తయారవుతున్న దివ్యాంగుల కృత్రిమ అవయవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ అయినటువంటి రాపర్తి జగదీష్ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది కాళ్లు చేతులు పోగొట్టుకొని అవిటివారిగా తయారైన వారికి తాము చేసిన కృత్రిమ కాళ్లు చేతులు ఉచితంగా అందిస్తూ చేస్తున్న సేవలు మరువలేను అని అన్నారు తర్వాత హాస్పిటల్ భవనాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో సుమారు 30 మందికి పైగా దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాలు, హ్యాండ్ స్టిక్స్ ,వీల్ చైర్స్, వాకర్సు ,కాలిపర్స్.వందమందికి పైగా అందులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మరియు శ్రీ గురుదేవా హాస్పిటల్ ఎండి శ్రీ ఫణీంద్ర మరియు ట్రస్ట్ బృందం హాస్పిటల్ సిబ్బంది శృంగవరపు కోట, నియోజకవర్గం జనసేన నాయకులు గొరపల్లి రవికుమార్, మల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**తెర్లాం, డిసెంబరు 6 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రంథాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. గ్రంథాలయ అధికారి సి.హెచ్.కృష్ణమూర్తి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1956 డిసెంబర్ 6 న ఆయన పరమపదించారు. ఈ యన 1891 ఏప్రిల్ 14 న జన్మించారని ఆయన రచించిన భారత రాజ్యాంగ నిర్మాణ నిర్మాతగా ఖ్యాతి గడించారు అని అభివర్ణించారు. భారత దేశ పరిపాలన ఏవిధంగా ఉండాలో ఆయన వ్రాసి తెలియ జేశారని కొనియాడారు. బడుగు బలహీ న వర్గాల వారి భవితను తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది అని చెప్పక తప్పదు అన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు ఉన్నారు.

## టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**చీపురుపల్లి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదు, యావత్ భారత దేశానికి మార్గదర్శి, ఆయన రచించిన రాజ్యాంగం దేశానికి ఆత్మ వంటిదన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజలకు సమానత్వం, స్వేఛ్ఛే హక్కులను అందించడానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడన్నారు. ఆయన ఆశయాలను నిజం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజక వర్గానికి చెందిన నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి



**మెరకముడిదాం డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత ప్రజా హక్కుల ప్రదాత, ప్రపంచ మేధావి, ప్రజాహక్కుల పోరాట యోధుడు, ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని మెరకముడిదాం మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో నెలకొల్పిన విగ్రహానికి శనివారం మండల రెవిన్యూ అధికారి ఆకుల. సులోచన రాణి మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్రశేఖర్ మెరకముడిదాం పెనుమత్స. రామ కృష్ణ రాజు, మాజీ ఎంపిటిసి బోనెల. గోపి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఎమ్మార్వో ఆకుల. సులోచనారాణి, ఎం ఎం .చంద్రశేఖర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప శాస్త్రవేత్తని, ఆర్థికవేత్తని, సంఘసంస్కర్త అని, భారత రాజ్యాంగ పితామహుడు అని దళిత వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన జీవితాన్ని సమానత్వం, సామాజిక న్యాయం, అనగారిన వర్గాల విముక్తికి అంకితం చేశారన్నారు. ముఖ్యంగా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ భారతదేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో ఆకుల సులోచన రాణి మెరకముడిదాం ఎంపీటీసీ బోనెల గోపి, ఎంఇఓ ఎం.చంద్రశేఖర్ , పెనుమత్స రామకృష్ణంరాజు, మరియు స్థానిక అంబేద్కర్ యూత్ సభ్యులు కలసి ఘననివాళులు అర్పించారు.

## పాడైన పైపులైన్‌కు మరమ్మతు పనులు

**– మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు**



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** నగరంలో అంబటి సత్రం జంక్షన్‌లో ప్రధాన మంచినీటి సరఫరా పైపులైన్ మరమ్మతు పనులను శని వారం ఉదయం కమిషనర్ పల్లి నల్లనయ్య పరిశీలించారు. ఈ పైపులైను 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయడం వల్ల తరచూ మరమ్మతులకు గురవుతుందని తెలుసుకున్నారు. దాని స్థానంలో 2018లో కొత్తగా వేసిన మేజర్ డిస్ట్రిబ్యూషన్ లైన్ ఉన్నందున పాత లైన్ నుంచి కొత్త లైన్ కు ఇంటర్ కనెక్షన్ చేయుటకు పనులు మంజూరు చేశామని కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి




**నెల్లిమర్ల, డిసెంబరు 6, మేజర్ న్యూస్ :** పదోతగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి కోరారు. మండలంలోని కొండగుంపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు శనివారం మోడల్ పేపర్స్ అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్ సొంత నిధులతో సమకూర్చిన మోడల్ పేపర్లను ఆయన కుమార్తె ఎంబీబీఎస్ విద్యార్థి పతివాడ సమీరా చేతులు మీదుగా అందజేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో గత నాలుగు సంత్సరాలుగా పదోతరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు ఉచితంగా అందిస్తున్నట్లు త్రినాథ్ చెప్పారు. రాష్ట్రంలో ప్రావీణ్యం గల ఉపాధ్యాయులతో తయారు చేసిన ఈ మోడల్ పేపర్లు విద్యార్థుల స్కోర్ పెంచుకోవడానికి ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ఎంఇఓ మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఈ మూడు నెలలు ప్రణాళిక ప్రకారం చదివితే మంచి ఫలితాలు సాధించొచ్చని చెప్పారు. పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలని చెప్పారు. విద్యార్థులు వైద్య విద్యార్థి సమీరాను సూార్తిగా తీసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమీరా ఎంబీబీఎస్ కన్వీనర్ కోటాలో సీటు సాధించడం చిన్న విషయం కాదన్నారు. ఫ్రీ సీటు సాధించడానికి ఎంత కృషి చేసి ఉంటారో అర్థం చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు టీవీలకి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధవహించాలని చెప్పారు. మోడల్ పేపర్లతో పాటు, టెస్టుబుక్ లు, ఉపాధ్యాయులు చెప్పిన నోట్సు విద్యార్థులు చదివితే మంచి ఫలితాలు సాధించొచ్చని తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ పతివాడ శంకరరావు, ఇన్చార్జి హెచ్ ఎం సత్యప్రకాష్, ఆర్ నాగేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు మద్దిల సత్యనారాయణ, ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఉండ్రు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్: ప్రారంభించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, డిసెంబర్ 06, మేజర్ న్యూస్ :** బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా, బొబ్బిలి రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు గారి కాలేజ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. తొ లుత అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పూలవర్షంతో ఘన నివాళులు అర్పించడ మయినది.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎంఎల్ఏ బేబీ నాయన ముఖ్య అతిధిగా పాల్గొని ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శంభంగి వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వాలీ బాల్ ప్లేయర్ గా పేరె న్నిక గన్న గురాన రామ క్రిష్ణ, లాయర్లు ఎస్ జే విల్సన్, మామిడిరామా రావు, అన్నగారి అభిమాని కనకమహేష్ పట్నాయక్, బొబ్బిలి అ ణ గారిన వెనుకబడిన వర్గాల ఐక్య వేదిక అధ్యక్షుడు రేజేటి రమేష్, ఆ కులరెల్లి సంక్షేమ సంఘం నాయకులు పర్తా పు పంతులు మోహన్ లాల్ తదితర వర్గాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వాలీ బాల్ టీం ప్లేయర్స్ పాల్గొన్నారు. పోటీలు ఆద్యంతం ఉత్కంట బరితంగా జరిగాయి. చాలా రోజుల తర్వాత ఇటువంటి పోటీలు చూసామని వచ్చిన ప్రజలంతా అనుకోవడం కొస మెరుపు అని చెప్పవచ్చు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**– ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి – ఎల్.కోట ప్రజాదర్బార్‌కి విశేష స్పందన**



**లక్కవరపుకోట, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** ప్రజల సమస్యల పరిష్కారం కొరకే ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే కోళ్ల అన్నారు శనివారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్‌కీ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలతో వచ్చి ఎమ్మెల్యే కి తమ సమస్యలు విన్నవించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే ఈ దర్బార్ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్కవరపుకోట మండలానికి చెందిన ప్రజల నుండి మొత్తం 60 కి పైగా అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కార దిశగా కదిలాయి. ప్రజా సమస్యలను సాంకేతిక, ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే లలిత కుమారి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్ల పట్టాలకు స్థలాలు ఇవ్వలేదని మరియు హౌస్ మ్యాపింగ్ వల్ల పడుతున్న ఇబ్బందులను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ మారోతు రామారావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు,ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను,ఉపాధ్యక్షులు తూర్పాటి రామారావు, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాముడు,ఎంపీడీఓ అప్పారావు,ఏపీఎం విజయలక్ష్మి,అగ్రికల్చర్ ఏఓ హరి కృష్ణ, ఎంఈఓ కూర్మారావు, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట సత్యారావు,కూటమి నాయకులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీల్లో శ్రీ లక్ష్మి గణపతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 6: మేజర్ న్యూస్ :** నగరంలో కే ఎల్ పురంలో గల శ్రీ లక్ష్మి గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శనివారం జరిగిన జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ఐదవ తరగతి చదువుతున్న ఎస్.కుశాంత్ ( విజువలైజేషన్) , రెండవ తరగతి చదువుతున్న జి. లోహిత్ కుమార్ ( అబాకస్ ) విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మజ, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# గర్భిణీలు బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

### ఎంపీడీవో జిపైడితల్లి వెల్లడి

### గరుగుబిల్లి(2) అంగన్వాడి కేంద్రంను పరిశీలించిన ఎంపీడీవో



**గరుగుబిల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** రక్తహీనత నివారణే ధ్యేయం గా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు విధిగా తీసుకోవాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం(2)ను శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి పరిశీలించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం వండిన వంటలను పరిశీ లించి రుచి చూశారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైడితల్లి మాట్లాడుతూ పోషకాహారము యొక్క ప్రాముఖ్యత గురించి అంగన్వాడి వర్కర్లు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహార నిర్వహణపై మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ పల్ల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మేరా యువభారత్ క్రీడల్లో డాక్టర్ సి.ఎల్ నాయుడు డిగ్రీ కళాశాల విద్యార్థుల సత్తా



**పాలకొండ, మేజర్ న్యూస్ :** విద్య, క్రీడల్లో సమాన ప్రతిభను కనబరుస్తూ డాక్టర్ సి.ఎల్ నాయుడు డిగ్రీ కళాశాల (పాలకొండ) విద్యార్థులు మరోసారి తమ సత్తాను చాటారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన 'మేరా యువభారత్' వాలీబాల్ క్రీడల్లో ఈ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని (రెండవ స్థానాన్ని) కైవసం చేసుకుని విశేష ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులను యాజమాన్యం సన్మానించింది. క్రీడల్లో ఈ అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ శివానంద్ ప్రత్యేకంగా అభినందించారు. "చదువులోనే కాకుండా క్రీడల్లోనూ తమ ప్రతిభను కనబరుస్తున్న ఈ విద్యార్థులు కళాశాలకు గర్వకారణం" అని ఆయన కొనియాడారు. మేనేజ్మెంట్ సభ్యులు జద్దు బాలరాజు, పైల శ్యామలరావులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యాపక సిబ్బంది కోటేశ్వరరావు, గణేష్ మరియు అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ, సంతోష్ లు కూడా విజేతలను కలిసి అభినందనలు తెలియజేశారు.

# శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి సేవలో భూదేవి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాటపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పడాల భూదేవి దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమెతో పాటు మాజీ ఎంపీపీ వారాడ సుమంత్ నాయుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు మజ్జి జయశంకర్ పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ అక్కంంద్ర సన్యాసిరావు, కోడి సుధ,ఆలయ సిబ్బంది మరియు కె. మన్మధరావు, చిత్రపటంతో సత్కరించారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష మెగా మోడల్ టెస్ట్ కు ఏర్పాట్లు పూర్తి

### – పాఠశాల కరస్పాడెంట్ రౌతు సరళకుమారి – నేడు శ్రీతిరుమలసాయి హైస్కూల్ లో మెగా మోడల్ టెస్ట్






**గరుగుబిల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి, అదే విధంగా విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు జియ్యమ్మ వలస మండలం పెదమేరంగి జంక్షన్ లోని శ్రీతిరుమల సాయి హైస్కూల్లో ఆదివారం నిర్వహించనున్న మెగా మోడల్ టెస్ట్ కు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించడంలో తిరుమల సాయి హైస్కూల్ ప్రత్యేక గుర్తింపు పొందింది.జవహర్ నవోదయ పరీక్షల్లో అత్యధిక సీట్లు సాధిస్తున్న శ్రీతిరుమలసాయి హైస్కూల్ యాజ మాన్యం ఉమ్మడి విజయ నగరం, పార్వతిపురం మన్యం జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీతిరుమల సాయి హైస్కూల్లో ఆదివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలకు మెగా మోడల్ టెస్ట్ ను నిర్వహించడం జరుగుతుందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి వెల్లడించారు. శ్రీతిరుమల సాయి హైస్కూల్లో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు మెగా మోడల్ టెస్ట్ (నమూనా పరీక్ష)ను నిర్వహించడం జరుగు తుందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి తెలిపారు.శ్రీతిరుమలసాయి హైస్కూల్లో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. నవోదయ మెగా మోడల్ టెస్ట్ కు సంబంధించి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష ఉంటుందన్నారు.నవోదయ మోడల్ టెస్ట్ లో జనరల్ విభాగంలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన అయిదు గురు విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని కరస్పాండెంట్ రౌతు సరళకుమారి పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన అయిదుగురు విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల నుంచి హాజరైన అయిదుగురు విద్యా ర్థులకు బహుమతులను అంద జేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 13వ తేదీన జరగనున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు వ్రాసే విద్యార్థులకు పరీక్షలంటే భయం పోగొట్టేందుకు మోడల్ టెస్ట్ను నిర్వహించడం జరుగుతుందని శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి వెల్లడించారు.ఆయా ప్రాంతాల నుండి మోడల్ టెస్ట్ కు హాజరయ్యే విద్యార్థులు 9989,273, 672 లేదా 9866,118,298 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని హైస్కూల్ కరస్పాం డెంట్ రౌతు సరళకుమారి వెల్లడించారు.

# రైతు ధాన్యం కొనుగోళ్లు దళారీల దోపిడీ అరికట్టండి



సీతానగరం డిసెంబర్ 6 మేజర్ న్యూస్.... రైతు ధాన్యం కొనుగోలు దళారుల నుండి దోపిడీని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాస్ అన్నారు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే.వరి పంటకు ప్రభుత్వం క్వింటాలుకి మద్దతు ధర రూ, 2,369/–లుగా ప్రకటించినప్పటికీ రైతుల వద్ద 105 కేజీలు తీసుకుని రూ 2,069/–లు మాత్రమే చెల్లిస్తున్నారు, క్వింటాలకి దగ్గర మధ్య వ్యత్యాసం రూ 300 /– రూపాయ లు నష్టపోతున్నారు, రైతు మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై ఆధార ఆధారపడవలసి వస్తుంది. ప్రభుత్వం అట్టహాసంగా గ్రామసభలు పెట్టి రైతన్న మీకోసం కార్యక్రమంలో విస్తృత ప్రచారం చేసి మద్దతును ప్రకటించింది కానీ అది పత్రికలోకే పరిమితం, గ్రామ సభలో పెట్టినప్పుడు ఆర్బికే)ల వద్ద రైతులు ధాన్యం ఇప్పటివరకు ఎంత వెళ్ళింది ఇంకా ఎంత మిగిలి ఉంది అన్న విషయం బహిరంగ ప్రసారం చేయడం లేదు, 24 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెపుతున్నప్పటికీ,ఎక్కడా కూడా ఆ విధంగా డబ్బులు పడడం లేదని, దళారులు పంపించే ధాన్యానికి మాత్రం తక్షణమే డబ్బులు చెల్లిస్తున్నారని, రైతులు దగ్గర నుండి కళాసీల చార్జీలు విలువద్ద వసూలు చేస్తున్నారని, మిల్లర్ల యూనియన్ 10 కేజీలు డిమాండ్ చేస్తున్నారని, మండల జిల్లా స్థాయి అధికారులు ఈ విషయంపై పట్టి పట్టనట్లుగా చోద్యం చూస్తున్నారు, మిల్లర్లు, దళారులు అధికారులు కలిసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని కావున తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని రైతు సంఘంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి లక్ష్మనాయుడు, మండల నాయకులు బోరపరెడ్డి అప్పారావు, బల్ల నారాయణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

### "అభ్యుదయం సైకిల్ యాత్ర" పోలీసు శాఖ ఆధ్వర్యంలో

# మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు





**సీతానగరం, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలో "అభ్యుదయం సైకిలు యాత్ర" పేరుతో సుమారు 1000 కి?మీ?ల దూరాన్ని పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు నిర్వహించేందుకు ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాధ్ జట్టీ ఐ.పి.ఎస్ మార్గదర్శకత్వంలో, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు 'అభ్యుదయం సైకిల్ యాత్ర' పార్వతీపురం మన్యం జిల్లా, బలిజిపేట నుండి గ్రామం నుండి విశేష స్పందనతో ఆరవ రోజు సీతా నగరం మండలం పెదంకలం గ్రామం "అభ్యుదయ సైకిల్ యాత్ర" బృందం చేరుకోగా ఎస్సై ఎం.రాజేష్ ఆధ్వర్యంలో అధికారులు,సిబ్బంది, ప్రజలు, ప్రజానాయకులు, యువత, విద్యార్దులు వారిని ఆహ్వానిస్తూ, వాయిద్యాలు, డిజె, కోలాటంతో అసేస జనసమూహం నడుమ వారికి ఘన స్వాగతం పలికారు. విశేష జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తూ విద్యార్ధులు,ప్రజలు, యువతతో ముందుకు సాగుతూ బూర్జ, లక్ష్మిపురమ్, సీతానగరం గ్రామం చేరుకోని, గ్రామ ప్రజలు, ప్రజానాయకులు, యువత, విద్యార్దులు మానవహారం గా ఏర్పడి మాదకద్రవ్యాలకు వ్యతిరకంగా నినాదాలు చేసారు. పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి, "అభ్యుదయ సైకిల్ యాత్ర" బృందంతో కలిసి సైకిల్ తొక్కుతూ సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో పాల్గొన్నారు.పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి మాట్లాడుతూ ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి సమాజంలో మార్పు కోసం ఒక దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని, దీనిలో భాగంగా జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చే ప్రక్రియలో జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి అదేశాల మేరకు అనేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. విద్యార్ది దశలో ఏది మంచి ,ఏది చెడు వంటి అంశాలు గ్రహించే వయస్సు అని, ఇంట్లో తల్లిదండ్రులు కంటే ఉపాధ్యాయులుతో ఎక్కవగా ఉంటారని, వాళ్ళు ఏదైనా మీ మంచి కోసం చెబుతారు తరువాత మీకు చెప్పిన వాళ్ళు ఉండరు, అలాగే మొబైల్ వాడే ప్రతీఒక్కరు వాటిని మంచికోసం తప్ప చేడుకోసం వాడవద్దని విద్యార్దులకు, బాగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. సమావేశమైన అందరితో ప్రతిజ్న చేయించారు. తదుపరి జోగింపేట మీదుగా మరిపివలస వాయిద్యాలు, డిజెతో, కోలాటంతో 'అభ్యుదయం సైకిల్ యాత్ర' సిబ్బంది విశేష జన సందోహంతో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు.

# సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం : ఎమ్మెల్యే నిమ్మక

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గం పాలకొండ మండలంకి చెందిన లబ్ధిదారులకు అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది ""సీఎం రిలీఫ్ ఫండ్"" నుండి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు పాలకొండ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారునకు ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అందజేశారు. పాలకొండ మండలం వెలగవాడ గ్రామానికి చెందిన గోడే సింహాచలంకి రూ. 1,69,647/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. పాలకొండ నియోజకవర్గంలో గల పాలకొండ పట్టణం రామకాళమందిర్ కాలనీ చెందిన చిన్ని ఆశీరయ్యకి రూ. 49,927/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. పాలకొండ నియోజకవర్గంలో గల పాలకొండ పట్టణం కష్పా వీధికి చెందిన



ధనుకోటి కాంతమ్మకి రూ. 69,051 రూపాయల విలువ గల చెక్కును అందజేశారు.

పాలకొండ నియోజకవర్గంలో గల పాలకొండ మండలం అంపిలి గ్రామానికి చెందిన పొగిరి చిన్న సన్యాసి (డెత్) C/O: శాంతమ్మ కి రూ. 40, 000/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. పాలకొండ పట్టణం బాసురు వారి వీధికి చెందిన షేక్ రెజ్వాన్‌కి రూ. 1,46,,296/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. మండలం జంపారకోట గ్రామానికి చెందిన వారణాసి రమాదేవికి రూ. 23,920/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట సంతోష్, కొంచడ అరుణ్, హనుమంతరావు, జవరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణంపై ముగిసిన శిక్షణా కార్యక్రమం

**– డ్వాక్రా మహిళలను లక్షాధికా రులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం – నోడల్ అధికారిగా వ్యవహరించిన డిఆర్‌డిఏ పిడి ఎం.సుధారాణి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలను లక్షాధి కారులను చేయడమే లక్ష్యంగా వెలుగు సిబ్బందికి సంస్థాగత నిర్మాణంపై నిర్వహించిన శిక్షణ కార్యక్ర మం శనివారంతో ముగిసింది. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేయడం జరుగుతోంది. ఈనేపథ్యం లో డ్వాక్రా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వా రా కుటుంబ పరంగానే కాకుండా, గ్రామము అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో సంస్థాగత నిర్మాణంపై మోడల్ అధికారిగా వ్యవహరించిన పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణా భివృద్ధి(డిఆర్‌డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. సుధారాణి ఆధ్వర్యంలో వెలుగు అధికారులకు నాలుగు రోజులు పాటు వీరఘట్టంలో శిక్షణ కార్యక్ర మంను నిర్వహించారు.

ఈమేరకు మక్కువ, గరుగుబిల్లి, కొమరాడ, వీరఘట్టం మండలాలకు సంబంధిం చిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ లు, క్లస్టర్ కోఆర్డి నేటర్లు, వీరఘట్టంకు సంబంధించిన వివో ఏలు మరియు డ్వాక్రా మహిళలకు సంస్థాగత నిర్మాణముపై వీరఘట్టం లో నాలుగు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో పాల్గొన్న జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ ఐ బి చింతాడ రామ్మోహనరావు మాట్లాడారు.

రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, గ్రామం పరంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంస్థాగత నిర్మాణముపై తొలత వెలుగు అధికా రులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో మొదటి విడతగా సంస్థాగత నిర్మాణంపై వెలుగు అధికారులకు శిక్షణ కార్యక్రమము పూర్తయిందన్నారు. డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తోందని జీవనోపాధి యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకు లింకేజీతో జిల్లా అధికారులు సూచనలు సలహాలు మేరక వెలుగు అధికారులు రుణాలు మంజూరు అయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామున్నారు. డ్వాక్రా మహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులుగానే పరిమితం చేయకుండా వారిని విజయవంత మైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం సంస్థాగత నిర్మాణముపై గరుగుబిల్లి మండల వెలుగు ఏటీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, కొమరాడ ఏపిఎం పి సురేష్ కుమార్, వీరఘట్టం ఏపిఎం కె.రాము, మక్కువ మండలం వెలుగు ఎపిఎం ఇ.జయ కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు, అనిల్, వెంకటరమణ శ్రీను, హరిత, ఎల్ సి రాజు, కొప్పర రమేష్, ఆనంద్ తదితరులు శిక్షణ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వీరఘట్టంలో నిర్వహించిన సంస్థా గత నిర్మాణంపై శిక్షణా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో కార్యక్రమం అనంతరం పైమండలాల వెలుగు ఏపిఎంలు సంస్థాగత నిర్మాణం కార్యక్రమమును విజయవంతం అయ్యేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉండడంతోపాటు, మండలస్థాయి వెలుగు సిబ్బంది, వివోఏలకు శిక్షణా కార్యక్రమమును నిర్వహించనున్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర టిడిపి కార్యదర్శి

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన వీరేష్ చంద్రదేవ్ – రాష్ట్ర టిడిపి కార్యదర్శి వీరేష్ చంద్రదేవ్‌కు ఘన సన్మానం**





**గరుగుబిల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామిని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ శనివారం దర్శించుకున్నారు. ఈసందరరేగా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహిం చిన అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు ఆశీర్వచనములు అందజేయడంతో పాటు తీర్ధ ప్రసాద ములను అందజేశారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ కు శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చ కులు వి వి అప్పలచార్యులు ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబ టి తవిటినాయుడు (రాంబాబు), తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు కోదండరామస్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థా పకులు డాక్టర్ దొల్లు పారినాయుడు, తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మర డాన సింహాచలంనాయుడు, టిటిడి ఎస్‌టి సభ్యులు కిమిడి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పాలకొండ పట్టణంలోని యాలం సెంటర్లో దళిత బహుజన సంఘాలు సంయుక్తంగా ఘనంగా నిర్వహించాయి. పాలకొండ డివిజన్ హెడ్ క్వార్టర్స్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆలిండియా దళిత రైట్స్ ఫోరం మన్యం జిల్లా అధ్యక్షులు బత్తిన మోహన్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి ఒక దిక్సూచి వంటివారని కొనియాడారు. బహుజనుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుడి మరణాన్ని ప్రజల జీవన పోరాటంగా ఆయన వర్ణించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నేటి యువతరం అమలు దిశగా అడుగులు వేయాలని, భ్రష్టు రాజకీయాలు పక్కన పెట్టి యువత ముందుకు వచ్చి ప్రజలలో చైతన్యం రగిలించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ స్మారక కార్యక్రమంలో దళిత నాయకులు కొంచాడ జాన్, గురుబిల్లి రవికుమార్, యమ్మల సతీష్, బత్తిన జీవరత్నం, తెర్లంగి ఉపేంద్ర, గుజ్జల రామారావు, భోగి విశ్వేశ్వరరావు, నూకాల కరుణాకర్ రావు, మండలక్ష్మణరావుతో పాటు దళిత యువసేన నాయకులు పొట్నూరు రమేష్, జామి అనిల్, అప్పన్న మరియు వివిధ దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాబాసాహెబ్కు నివాళులర్పించారు.

## ప్రొహిబిషన్&ఎక్సైజ్ స్టేషన్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు వాడకంపై యువతకు అవగాహన సదస్సు



**సీతానగరం డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మాదక ద్రవ్యాలు వాడకం వల్ల యువకులకు అనేక రుగ్మతలు కోని తేర్చుకుంటున్నారని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సిఐడి పద్మావతి అన్నారు. ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలోపై అధికారుల ఆదేశాల మేరకు జోగంపేట డాక్టర్ అంబేద్కర్ పాఠశాలలో విద్యార్థులతో మాదకద్రవ్య నిర్మూలనలో భాగంగా విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆ శాఖ సిఎస్ఐలు షరీఫ్. మురళీకృష్ణలు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల ప్రజలు ముఖ్యంగా దేశానికి వెన్నుముక అయినటువంటి యువత వీటికి అలవాటు పడి అవి లేకపోతే జీవితమే లేదని అన్నట్టుగా తయారవుతారని అంతేకాకుండా యువతకు అనేక ఆశలు కల్పించే మారకద్రవ్య రవాణాకు వేరే ప్రశ్నలనే దీనిపై యువత అప్రమత్తంగా ఉండాలని మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనర్ధాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వరరావు. పాఠశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు ప్రొహిబిషన్ . ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఉచిత వైద్య శిబిరం



**మెంటాడ, మేజర్ న్యూస్ :** మండలం కుంటినవలస గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు 40 పశువులకు చికిత్స చేయడం జరిగింది. 20 లేగ దూడలకు నత్తల నివారణ చేయడం జరిగింది. 20పశువులకు గరకోస చికిత్సలు, 10 పశువులకు చూడు తనిఖీలు 10 పశువులకు సాధారణ చికిత్స కాలానికి అనుగుణంగా పశువులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ కె.బాల సందీప్ గారు , గ్రామ సర్పంచ్ పెది రెడ్ల రమేష్ నాయుడు , వెటర్నరీ అసిస్టెంట్ ఎం.స్వప్న, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు డి సురేష్, మరియు జీ తిరుమలరావు పాల్గొన్నారు.

# చనిపోయిన చేపలు తొలగింపు

## – కంపుబారి తెప్పించిన ప్రజారోగ్య సిబ్బంది



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** స్థానిక పెద్ద చెరువులో అధిక మొత్తంలో మృతి చెందిన గౌరస చేపలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ప్రజారోగ్య సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. శనివారం ఆయన పెద్ద చెరువు చుట్టూ కతిరిగి పరిస్థితిని సమీక్షించారు. గత రెండు రోజులుగా పెద్ద చెరువులో గౌరస చేపలు విపరీతంగా మృతి చెందడం వల్ల అవి నీటిలో తేలి దుర్గంధ భరిత వాతావరణం వెదజల్లుతోంది. దీనిని గమనించిన కమిషనర్ పల్లి నల్లనయ్య ప్రజారోగ్య, మత్స్యశాఖ సంయుక్తంగా మృతి చెందిన చేపలను తొలగించి, యదాస్థితికి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో ఇరు శాఖల సిబ్బంది మృతి చెందిన చేపలను పెద్ద ఎత్తున సేకరించి వాటిని గుణుపూరుపేటలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద గొయ్యి తీసి పాతి పెడుతున్నారు. అలాగే పెద్ద చెరువు చుట్టూ బ్లీచింగ్, ఇతర రసాయనాలను పిచికారీ చేసి శుభ్రపరుస్తున్నారు. ఈ విషయమై కమిషనర్ పల్లి నల్లనయ్య మత్స్యకారులతో సమావేశమై చేపల మృతికి గల కారణాలను తెలుసుకోవాలని ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయన మత్స్యకార సంఘం ప్రతినిధులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి దిక్సూచి



## – ఎంపీడీవో ఎస్.రామకృష్ణ

**బాడంగి, డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) :** మండలంలోని పూడి వలస గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి, సమాన హక్కుల పరిరక్షకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎస్. రామకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ “డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి ఒక దిక్సూచి. సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడి ఆశయాలు ప్రతి తరానికి మార్గదర్శకం” అని పేర్కొన్నారు. బహుజనుల హక్కుల సాధన కోసం అంబేద్కర్ చేసిన మహోన్నత యత్నాలు స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఆయన బాటలో నడుస్తూ సేవాభావంతో సమాజంలో చైతన్యం రగిలించాల్సిన అవసరం ఉందని అన్నారు. అభివృద్ధి, సమానత్వం, సామాజిక సద్భావం కోసం అంబేద్కర్ చూపిన మార్గమే శాశ్వతమని ఎంపీడీవో రామకృష్ణ పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వై.సూర్యరావు గ్రామ ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

# వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**చీపురుపల్లి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మండల వైసీపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పట్టణంలోని లావేరు రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు బొత్స అనూష, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శ్రీనివాస్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొత్స అనూష మాట్లాడుతూ ఈ రోజును ‘మహాపరినిర్వాణ్ దివస్’ అని కూడా పిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విప్ అధికార్ల శ్రీనుబాబు, దన్నాన జనార్దన్, బెల్లాన త్రినాథరావు, నియోజకవర్గం సాంస్కృతిక విభాగ అధ్యక్షులు ఇప్పిలి గోవిందా, బమ్మిడి కార్తీక్, పతివాడ రాజారావు, రేవల్ల సత్తిబాబు, ఎంపీటీసీ లు గెరిడి రామదాసు, కోసిరెడ్డి రమణ, ముళ్ళు పైడిరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, వార్డు సభ్యులు సూరు దుర్గారావు, రౌతు పైడిరాజు, సింహాచలం, కర్ణపు అది, మీసాల పోలీస్, మజ్జి శంకర్, తలచిట్ల రాము, బూరాడ మహేష్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాత్, ఇప్పిలి తిరుమల, రామగురువులు, బవిరి కిషోర్, వెంకీ, సువ్వాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల పరువు తీస్తున్న మంత్రి సంధ్యారాణి : మాజీ ఎమ్మెల్యే కళావతి తీవ్ర విమర్శ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాకు చెందిన ఎంతోమంది గిరిజనులు ప్రజాప్రతినిధులుగా పనిచేసి పదవులకు వన్నె తీసుకుని వస్తే ప్రస్తుత గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాత్రం జిల్లా పరువు గిరిజనుల పరువు తీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఘాటుగా విమర్శించారు శనివారం పాలకొండలో స్థానిక ఎమ్మెల్సీ ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి పిఏ డ్రైవర్ పై అభియోగాలు కేసులు బ్లాక్మెల్ ధోరణి పై జిల్లా ప్రజలు విసిగిపోయారని చివరకు ప్రజా సంఘాలు సైతం తీవ్ర విమర్శలు చేస్తున్న మంత్రికి చీమకుట్టినట్టైనా లేదని అన్నారు. మంత్రి గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని వారి కుటుంబం అనుచరులు కోసమే ఆమె పనిచేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు మంత్రికి అక్షింతలు చలేరని అప్పుడే మంత్రి స్పందిస్తున్నారని విమర్శించారు ఇటీవల జరిగిన ఘటనలకు సీఎం లోకేష్‌లు మంత్రిని తీవ్రంగా మందలించారని అన్నారు.

అందుకే భామిని లో జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి జిల్లా మంత్రి అయి ఉండి కూడా సంధ్యారాణి హాజరు కాలేకపోయారని అన్నారు ఇప్పటికైనా మార్పు తెచ్చుకొని పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు ఇటీవల పాలకొండ వచ్చిన మంత్రి గిరిజన సంక్షేమము గురించి చెబుతారని చూసామని ఆమె తన శాఖను మర్చిపోయి టిడిపి పెద్దల మెప్పు కోసం తమ పార్టీ అధినేత జగన్ ను తిట్టడానికే వచ్చారని విమర్శించారు.

జగన్ ఏనాడైనా మంత్రి కుటుంబాన్ని దూషించినట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు నిజాలను నిరభయంగా వ్రాస్తున్న సాక్షి పత్రిక ఛానల్ పై మీకు ఎందుకు అంత ఉక్రోషం అని దుయ్యబట్టారు బామినిలో జరిగిన మెగా పేరెంట్స్ దినోత్సవం ఒక ఈవెంట్ గా మార్చి వేశారని విమర్శించారు అక్కడ అభివృద్ధి విద్యార్థుల ఆంగ్లభాష నైపుణ్యాలు తమ పార్టీ అధినేత జగన్ ముఖ్యమంత్రిగా తీసుకున్న విద్యాసంస్కరణలలో ఫలితమే అని గుర్తు చేశారు ఇప్పటికైనా జగన్ చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమము తెలుసుకోవాలని అన్నారు పాలకొండ నియోజకవర్గానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనీసం ప్రజా సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమని అన్నారు ప్రజలు సమస్యలతో అల్లాడుతుంటే ముఖ్యమంత్రి పర్యటన కోసం లక్షలలో నిధులు వృధా అయ్యేతప్ప ప్రజలకు ఒక్క ప్రయోజనకరమైన హామీని కూడా ఇవ్వలేదు అన్నారు. తోటపల్లి జంపర్ కోట వంశధార అభివృద్ధి గురించి ఏమీ చెప్పలేదని అన్నారు రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడే విధంగా ఎక్కడ కూడా ప్రారంభించిన దాఖలాలు లేవని అన్నారు మిల్లర్లు ఇష్టానుసారంగా రైతుల వద్ద నుంచి దోపిడీ చేస్తున్న ఈ ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు మూసుకుని ఉందని ఘాటుగా విమర్శించారు ఉచిత బస్సుతో మహిళలు గౌరవాన్ని దిగజార్చి మహిళలకు కించపరిచే విధంగా ఉందని అన్నారు. నేటికీ కూడా కొత్త సామాజిక పెన్షన్లు ఇచ్చిన పాపానికి పోలేదని అన్నారు కనీసం వితంతు పింఛన్లు ఇచ్చిన సంతోషమేనని అన్నారు. పాలకొండ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు నాడు నేడుతో విద్యా వ్యవస్థ అభివృద్ధిని ప్రస్తుత ముఖ్యమంత్రి కల్లారా చూశారని ఇప్పటికైనా మా పార్టీ హయాంలో జరిగిన ప్రభుత్వ ప్రజా పాలన చూసి సిగ్గుపడాలని అన్నారు ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరఘట్టం ఎంపీపీ ధమలపాటి వెంకటరమణ కనపాక సూర్య ప్రకాష్ పాలవలస ధవళేశ్వరరావు వెలమల మన్మధరావు లిల్లీ పుష్పనాదం కడగల వెంకటరమణ దుప్పాడ పాపి నాయుడు సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ నల్లి శివప్రసాద్ పళ్ళ భాను రణస్థలం రాంబాబు కాంతారావు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం

## – పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ – పిహెచ్‌సి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రం చేసిన సిబ్బంది



**గరుగుబిల్లి, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్రకార్యక్రమంలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిసరాలు పరి శుభ్రం చేయడంతో పాటు మానవ హారం కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ స్వఛ్ఛఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అదే విధంగా గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని పేరొన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని డాక్టర్ ఎన్ ఎంకె తిరుమలప్రసాద్ తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు, పాలధిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎన్.జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజయరావు, పొన్నగంటి శ్రీనువాసరావు, బురిడి ఫకీరునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలకులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టాల్సిందే




**చీపురుపల్లి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చెయ్యని కూటమి పాలకులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టాల్సిందేనని వైసీపీ నాయకులు మండిపడ్డారు. అంతవరకు వైసీపీ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ లు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందజేయాలన్న రాజ్యాంగ నిబంధనలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందజేయకుండా కూటమి పాలకులు దోపిడీకీ పాల్పడుతున్నారన్నారు. విద్యను కూడా ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ఘనత కూటమి పాలకులకే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సామాన్యుడికి న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో రైతులకు, సామాన్యులకు పాలకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కాగితాలకే పరిమితమైంది తప్ప వాస్తవ రూపం క్షేత్రస్థాయిలో లేదన్నారు. తాజాగా పేరెంట్స్ మీటింగ్ పేరుతో సినిమా సెట్టింగ్ల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు విద్యాశాఖ మంత్రి జిల్లాలో పర్యటించి ప్రజలను తప్పుదో పట్టించారన్నారు. పత్రికల్లో ప్రకటనల కోసమే సెట్టింగ్లతో ఏర్పాటు చేసిన పాఠశాలలో మీటింగ్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. వాస్తవంగా పేరెంట్స్ మీటింగ్ అక్కడ ఉన్న పాఠశాలలో జరపాలన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి విద్యావంతులు, విద్యార్థులు మేధావులు, సామాన్యులు సైతం రాష్ట్రంలో కోటి మంది వ్యతిరేకిస్తున్నారని, కోటి మంది వ్యతిరేకత కూటమిపాలనను నేలమట్టం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నెల 10న చీపురుపల్లి ప్రధాన కేంద్రం నుండి నియోజకవర్గంలో సేకరించిన కోటి సంతకాల పత్రాలను భారీ ర్యాలీ మధ్య విజయనగరంకు తరలించి, ఈనెల 15న విజయనగరం జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమంతో గవర్నర్‌కి కోటి సంతకాల పత్రాలను చేరవేయనున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవి సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనువాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, గరివిడి, మెరక ముడిదాం, గుర్ల మండలాల నాయకులు, ఎస్వి రమణరాజు, తాడ్డి వేణు, కోట్ల వెంకటరావు, మీసాల విశ్వేశ్వరావు, వాకాడ శ్రీను, పొట్నూరు సన్యాసి నాయుడు, సీర అప్పలనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

# బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్ ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు ఇవ్వొద్దు

## : సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు

**పాడేరు, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆర్థిక సాక్షరత, మోసాల నివారణపై గ్రామీణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేపట్టిన దేశవ్యాప్త 'అర్ధసూత్ర సంభాద్' కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినిములూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. చైతన్య ప్రవంతి ఎన్జీవో ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సన్యాసి నాయుడు మాట్లాడుతూ, "ఇక్కడి వెనుకబడ్డ వర్గాలవారు సుమారు 700 మంది ఏజెంట్ల చెరలో చిక్కుకొని జైళ్లలో ఉన్నారు. మోసగాళ్లు, గంజాయి ఏజెంట్లు లాభాలు పొందుతుంటే అమాయకులే శిక్ష అనుభవిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్ ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు ఇవ్వొద్దు. చిన్న లాభాల కోసం క్యారియర్‌లుగా మారితే శిక్ష తప్పదు" అని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ మూర్తి, చైతన్య శ్రావంతి డైరెక్టర్ మాలిని, మినిములూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోములు తదితరులు పాల్గొన్నారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులు సైబర్ మోసాల సందర్భంలో 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే సంప్రదించాలన్నారు. పొదుపు




ప్రాముఖ్యత, బాధ్యతాయుత రుణాలు, ఆన్‌లైన్ – ఆఫ్‌లైన్ మోసాల గుర్తింపు, మొబైల్ ఫోన్ వినియోగ జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మినిములూరు మరియు పరిసర గ్రామాల నుంచి 100 మంది పైగా హాజరైన ఈ కార్యక్రమాన్ని బజాజ్ ఫైనాన్స్ దేశవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు.

# వేచలం హైస్కూల్లో స్టడీ మెటీరియల్ పంపిణీ




**దేవరాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని వేచలం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విధ్యార్థినీ, విద్యార్థులకు డీసీఈబి స్టడీ మెటీరియల్ అందజేశారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్ అందజేసిన ఈ కార్యక్రమానికి హెడ్ మాస్టర్ వెంకటరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు చేతులు మీదుగా 20 మంది విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు అంతా ప్రణాళికా బద్దంగా కష్టపడి శత శాతం మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాద్యాయులకు, ట్రస్ట్ ప్రతినిధులకు మంచిపేరు తేవాలని కోరారు. రెడ్డి శేషు మాస్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితే, ప్రతీ ఒక్కరు ఉత్తమ స్థానంలో ఉంటారన్నారు. హెచ్ ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్వామి నాయుడు మాస్టార్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూముల సర్వే అనంతరం విచారణ చేపడతాం

## – మండల ప్రత్యేక అధికారిణి సుజాత



**రావికమతం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల స్థాయి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దీర్ఘకాలిక భూ వివాదం విచారణ వాయిదా పడింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను మండల స్థాయి సమన్వయ కమిటీ విచారణ జరిపి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా మండలంలో గుడివాడకు చెందిన ఎం రాజబాబు, ఎం లక్ష్మి ల మధ్య, మేడివాడకు చెందిన కే బాబురావు, ఏ నరసింహారావు మధ్య, కే బి పి అగ్రహారం చెందిన కే సత్యవతి, చిన్నదేముడు ల మధ్య భూమి వివాదానికి సంబంధించి విచారణ చేపట్టారు. ఇరు వర్గాల వాదనలు మండల సమన్వయ కమిటీ విన్నారు. ప్రభుత్వ సర్వేయర్ ఆధ్వర్యంలో ఇరు వర్గాల సమక్షంలో భూమి సర్వే చేయిస్తామని తెలిపారు. దీని ఆధారంగా తగిన నిర్ణయం తీసుకుంటామని కమిటీ తెలిపింది. సమన్వయ కమిటీలో మండల ప్రత్యేక అధికారిణి సుజాత, తాసిల్దార్ అంబేద్కర్ ఎండిఓ మహేష్ ఎస్ఐ రఘువర్మ పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న జనసేన నాయకులు సూర్య చంద్ర



**నర్సీపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేనని ప్రశంసించారు. యువత రాజ్యాంగా నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎం.లోవరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్ కే.రఫీ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎం.గంగాధర్, డిజిటల్ అసిస్టెంట్ సిహెచ్. వెంకటేష్, వీఆర్పీ పి.నూకరాజు, జనసేన నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ను దర్శించుకున్న కర్రి సాయికృష్ణ



**మునగపాక, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలం లో చూచుకొండ గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పాల్గొని ఆ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు అనంతరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతోఉండాలని దేవదేవులను ప్రార్థించారు. సాయికృష్ణ తో పాటు తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు,క్లస్టర్ ఇన్‌చార్జ్ కాండ్రేగుల శంకర్, ఐటీడీపీ మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట శ్రీరామమూర్తి, చుచుకోండ గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ మరియు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల యూనిట్ల విక్రయాలు దాటిన స్కోడా ఆటో ఇండియా



**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారతదేశంలో విక్రయాల వృద్ధిని కొనసాగిస్తున్న స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో ప్రవేశించిన తర్వాత 5 లక్షల యూనిట్‌ల విక్రయాలను మార్క్‌ను దాటింది. సిల్వర్ జూబ్లీలో, నెలవారీగా, త్రైమాసికంగా, వార్షికంగా ఎన్నో మైలురాళ్లను ఇప్పటికే చేరుకుంది. ఇక 2025 నవంబర్‌లో, దేశంలో మొత్తంగా 5,491 యూనిట్‌లను బ్రాండ్ విక్రయించి, గతేడాది ఇదే నెలతో పోలిస్తే 90 శాతం ఇయర్ ఆన్ ఇయర్ వృద్ధిని రికార్డ్ చేసిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ అన్నారు. విస్తరిస్తున్న నెట్‌వర్క్, మా విలువ ఆధారిత ఆఫర్‌లు, ఇంకా మా విస్తృత ప్రోడక్ట్ పోర్ట్‌ఫోలియో మా 5 లక్షల విక్రయాల లక్ష్యాన్ని, ప్రతి నెలా మా స్థిరమైన విక్రయాల వృద్ధిని పెంచాయి. మా ప్రోడక్ట్‌లతో పాటు, కస్టమర్‌లకు, అభిమానులకు మరింత దగ్గరవడం ద్వారా ఈ వృద్ధిని ఇలాగే కొనసాగిస్తామన్నారు. సేడాన్ వైభవము భారతదేశంలో స్కోడా ఆటో పటిష్టమైన సెడాన్ వైభవంతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. 130 సంవత్సరాల అంతర్జాతీయ వారసత్వం, భారతదేశంలో 25 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆక్టావియా ఈ బ్రాండ్‌కు గొప్ప వైభవాన్ని తీసుకొచ్చిందన్నారు. తమ 25వ ఏడాదిలో ఈ బ్రాండ్ సాధించిన ముఖ్య మైలురాళ్లలో ఆక్టావియా ఆర్ఎస్ పునరాగమనం ఒకటి, దీని ద్వారా ఇది భారతదేశంలోని అత్యంత పురాతన నేమ్‌ప్లేట్‌లలో ఒకటిగా నిలిచింది. భారతదేశానికి కేటాయించిన ప్రతి ఆక్టావియా కేవలం 20 నిమిషాల్లోనే పూర్తిగా అమ్మడైంది. ఇక స్లావియా సెడాన్ విజయవంతంగా కొనసాగిస్తోందన్నారు.

## దిబ్బపాలెం గ్రామంలో నూతన అంగనవాడి భవనాన్ని ప్రారంభించిన : ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**అచ్యుతాపురం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంలో అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం పరిపాలనలో దేశం,రాష్ట్రం కూడా అభివృద్ధిని సాధిస్తున్నాయన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్వాడీల సేవలను ఆయన అభినందించారు.అంగన్వాడీల బలోపేతం,నూతన భవన నిర్మాణాలు, ఆధునీకరణ దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్ వైద్య సేవలు అభినందనీయం

**- 175 మందికి ఉచిత వైద్య సేవలు - ఆరోగ్యమే మహాభాగ్యం - ఆరోగ్యం పట్ల అందరూ శ్రద్ధతీసుకోవాలి**

**- ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి**

**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ప్రతి ఇక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని,నాణ్యమైన ఆహారం తీసుకునేందుకు ఆసక్తి చూపాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. లీ హెల్త్ డొమైన్ లీ ఫార్మసీ వారి సహకారంతో 175 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. స్థానిక దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో శనివారం మండల వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర్ రావు మరియు టి. రవిబాబు, లీ ఫార్మసీ ప్రతినిధులు,



దీక్ష వారితో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ భాస్కర మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరం కీళ్ల నొప్పులు ఉన్న వ్యక్తులకు చాలా ఉపయోగం అని అన్నారు. టి రవి బాబు మాట్లాడుతూ లీ ఫార్మా వారు మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల పేదలకు చాలా ఉపయోగకరమైన తెలిపారు. కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎల్ సత్యం మాట్లాడుతూ లీ ఫార్మసీ వారు పేదల కొరకు ఇలాంటి కార్యక్రమాలు దీక్ష వారితో కలిసి నిర్వహించడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం. లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్ సహకారంతో దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో, ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల ఖనిజ సాంద్రత, డాక్టర్ కన్సల్టేషన్ మరియు పోషకాహార నిపుణుల కన్సల్టేషన్ వంటివి నిర్వహించారు. డాక్టర్లు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వైద్య సలహాలు మరియు పోషకాహార మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమంలో దీక్ష మహిళా వెల్ఫేర్ వెల్ఫేర్ సోసిటీ సిఈఓ శాంతి, లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి , క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి, డాక్టర్.రావు బాబు, పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత మరియు ఫార్మా బృందం ఎంపీటీసీ పాలవలస గౌరు బొత్సవానివలస ఆదినారాయణ కంటి వైద్య నిపుణులు త్రినాధ రావు దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ మరియు మండలి సిబ్బంది శ్రీరామ్ మూర్తి వెంకటరావు భీమారావు ఈశ్వర్ రావులతో వివిధ గ్రామాల పెద్దలు ప్రజలు

## ఎం.ఎస్.రావ్ 26 వ వార్షికోత్సవ సంబరాలు

**- ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త ఎం.వి.ఆర్...**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** పట్టణంలో గత 26 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతున్న ఎం ఎస్ రావ్ షాపింగ్ మాల్ 26వ సంవత్సరం వార్షికోత్సవ వేడుకల్లో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎం.ఎస్.రావ్ షాపింగ్ మాల్ అధినేత చిన్ని కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) దంపతులకు షాపింగ్ మాల్ సిబ్బంది ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఎం.వి.ఆర్ సోదరుడు ఎం.ఎస్.రావ్ అధినేత మాట్లాడుతూ గత 26 సంవత్సరాల నుంచి చిన్న స్థాయి నుంచి ఈరోజు ఎంతటి స్థాయికి ఎదగడానికి కారణమైన కస్టమర్లకు శ్రేయోభిలాషులకు మిత్రులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నా వెన్నంటే ఉండి నా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న అన్నయ్య ఎం.వి.ఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు రాజేష్, సంజయ్ బాబు, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చోడవరం తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షుడుగా సత్యనారాయణ



**రావికమతం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** చోడవరం తాలూకా ఎన్ జి జి ఓ సంఘ అధ్యక్షుడిగా కె సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సీపట్నం తాలూకా సంఘ కార్యదర్శి రమణ బాబు ఆధ్వర్యంలో చోడవరం ఎన్జీవో సంఘ భవనంలో శనివారం నిర్వహించిన ఎన్నికలలో రావికమతం పిహెచ్సిలో పనిచేస్తున్న కె సత్యనారాయణ ఒక్కరే అధ్యక్ష స్థానానికి నామినేషన్ వేయడంతో అతని ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. అలాగే అసోసియేట్ అధ్యక్షుడుగా ఎస్వి రమణ,, ఉపాధ్యక్షులుగా కె రమణమ్మ బి గోవిందరాజు కె శివ గణేష్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా డి జ్ఞానీ అశోక్, సహాయ కార్యదర్శిగా ఎస్ సింహాచలం రాజేశ్వరరావు, బి ఈశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తాలూకా యూనిట్ లో ఉన్న ఎన్జీవో ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. హక్కుల సాధనకు పోరాడుతామన్నారు.

## అవిశ్రాంతంగా శ్రమిస్తున్న - హోం గార్డుల సేవలు కీలకం

**- నీతి నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి**

**- ఆరోగ్యన్ని నిర్లక్ష్యం చేయద్దు**

**- హెల్త్ మరియు ప్రమాద బీమాకు చర్యలు చేపడుతున్నాం**

**- హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత**

**- జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్**

**- ఘనంగా 63 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం**

శ్రీకాకుళం,డిసెంబర్,06 మేజర్ న్యూస్:జిల్లా పోలీసు వ్యవస్థలో హోం గార్డులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు అని హోమ్ గార్డు సేవలను జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి కొనియాడారు.శనివారం తండేవలస జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మైదానంలో నిర్వహించిన 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ముందుగా పరేడ్ కమాండర్ హోంగార్డ్ శశి భూషణ్ జిల్లా యస్.పి కి గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైజింగ్ డే పరేడ్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. శాంతి సూచకంగా బెలూన్స్, పావురాలను గాల్లోకి వదిలారు. పరేడ్‌లో 4వ ప్లాటూన్ మొదటి బహుమతి గెలుచుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పరేడ్ కమాండర్, ప్లాటూన్ కమాండర్, సిబ్బందికి ఎస్పీ మెడల్స్‌తో సత్కరించారు.ఇటీవల రిటైర్ హోంగార్డు రమణ మూర్తి, నకు జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డు విభాగము వారి ఒక రోజు గౌరవ వేతనం 4.18 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ అందజేశారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1962 లో ఓ కొద్ది మందితో స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డ్ ఆర్గనైజేషన్ నేడు జిల్లాలో 699 మంది మహిళా,పురుష హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు.విధి పట్ల నిబద్ధత, సమయపాలన,ధైర్యం ఇవన్నీ హోంగార్డు సిబ్బందిని ప్రత్యేకంగా నిలబెడుతున్న లక్షణాలు అని తెలిపారు. రథసప్తమి,శ్రీ ముఖలింగం వంటి వేడుకలు,పండుగలు, బందోబస్తు,ఎన్నికలు,ర్యాలీలు,శాంతి భద్రతల పరిరక్షణ వంటి అత్యవసర సమయంలో ముందుండి పనిచేస్తూ, ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.సమాజానికి సేవ చేయాలనే తపనతో, కఠిన పరిస్థితుల్లో కూడా తమ విధులను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణలోనూ, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లోనూ, ప్రజలకు చేరువగా ఉండి, జిల్లాలో ఉన్న హోంగార్డులందరూ




పోలీస్ సిబ్బంది కంటే తక్కువ ఏమి కాదని విధులు నిర్వర్తించడం గొప్ప విషయం అని తెలిపారు.జిల్లాలో హోం గార్డ్ సిబ్బంది క్రమశిక్షణ, వినయం, కర్తవ్యనిష్ఠ,పోలీసు శాఖ శక్తిని మరింత పెంచుతున్నాయి అని కొనియాడారు.హోం గార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం జీతాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, హోం గార్డుల వేతనాలను పెంచేందుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.హోం గార్డులు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని, ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం హెల్త్ ప్రమాద బీమా వంటి సదుపాయాలను అందుబాటులోకి కార్యాచరణ సిద్ధం అయినట్లు తెలిపారు. ప్రతి నెల ఇచ్చే రెండు రోజుల విశ్రాంతి సెలవులకు తోడు, అత్యవసర పరిస్థితుల్లో అదనపు సెలవులు పొందే అవకాశం కూడా కల్పించామని ఎస్పీ వెల్లడించారు.హోం గార్డులకు విధి సంబంధమైన లేదా వ్యక్తిగతంగా ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే, నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఏడాదిలో మరణించిన నలుగురు, రిటైర్మెంట్ పొందిన ఏడుగురు హోంగార్డులకు వెల్ఫేర్ నుంచి అందవలసిన అన్ని బకాయిలు చెల్లించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు,డిఎస్పీ సి హెచ్ వివేకానంద, ఏఓ సి హెచ్ గోపినాథ్, సిఐలు ఇమ్మాన్యుల్ రాజు,పైడిపు నాయుడు, ఈశ్వర రావు, అవతారం,సూర్య చంద్ర మౌళి, సన్యాసి నాయుడు, సత్యనారాయణ,ఆర్ఐలు నర్సింగరావు, క్రిష్ణ ప్రసాద్, ఆర్ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంప్రదయానికి ప్రతీక

**- గంగమ్మ తల్లి గ్రామదేవత పండగ - గసభ సర్పంచ్ సునీత**

**- గంగమ్మ తల్లి ముగింపు ఉత్సవాలకు పి ఓ కు ఆహ్వానం**



**డుంబ్రిగుడ, డిసెంబర్ 06, మేజర్‌న్యూస్:** గిరిజన సంప్రదయానికిప్రతిక శ్రీ గంగమ్మ తల్లి గ్రామదేవత పండగ అని గసభ సర్పంచ్ సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో ఈనెల 1న ప్రారంభమైన శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలు డిసెంబర్ 9 వరకు జరగనున్నాయి. గంగమ్మ తల్లి ముగింపు ఉత్సవ సంబరాలకు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ కు గసభ సర్పంచ్ సునీత మర్యాదపూర్వకంగా కలిసి బొకేలు అందించి ముగింపు వారోత్సవాలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 10న ప్రారంభం అయ్యి డిసెంబర్ 9న ముగింపు ఉన్నదని ఈ పండుగ ముగింపు సందర్భంగా అంగరంగ వైభవంగా వేడుకలు జరగనున్నాయని చెప్పారు. ప్రతి ఏట డిసెంబర్లో జరుపుకునే ఈ పండుగ ఉత్సవాలను గ్రామ పులిమేర దగ్గర ఉన్న గ్రామ దేవత గంగమ్మ తల్లి గుడి నుండి గంగమ్మ తల్లి గ్రామ దేవత జ్యోతిని గ్రామంలో కొలువు తీర్చుతారన్నారు. వారం రోజులపాటు చుట్టుపక్కల పరిధిలో గల గిరిజన భక్తులతో పాటు స్థానిక పరిసర ప్రాంతాల వారు పాల్గొని ప్రత్యేక పూజలు అందుకుంటూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత జ్యోతిని దర్శించుకుంటారన్నారు. కుటుంబ సమేతంగా పిండివంటలు, గిరిజన సంప్రదాయ ఆచార వ్యవహారాలతో ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. దింసతోపాటు గిరి యువత సంప్రదాయ నృత్యాలతో అలరిస్తారని చెప్పారు. పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పంతో వారం రోజులపాటు జ్యోతి వెలుగులో గ్రామ దేవతను కొలుస్తూ శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండుగను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు మెంబర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షుడుగా సత్యనారాయణ




**రావికమతం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** చోడవరం తాలూకా ఎన్ జిజిఓ సంఘ అధ్యక్షుడిగా కే సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సీపట్నం తాలూకా సంఘ కార్యదర్శి రమణ బాబు ఆధ్వర్యంలో చోడవరం ఎన్జీవో సంఘ భవనంలో శనివారం నిర్వహించిన ఎన్నికలలో రావికమతం పిహెచ్సిలో పనిచేస్తున్న కే సత్యనారాయణ ఒక్కరే అధ్యక్ష స్థానానికి నామినేషన్ వేయడంతో అతని ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. అలాగే అసోసియేట్ అధ్యక్షుడుగా ఎస్వి రమణ,, ఉపాధ్యక్షులుగా కె రమణమ్మ బి గోవిందరాజు కె శివ గణేష్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా డి జ్ఞానీ అశోక్, సహాయ కార్యదర్శిగా ఎస్ సింహాచలం రాజేశ్వరరావు, బి ఈశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తాలూకా యూనిట్ లో ఉన్న ఎన్జీవో ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. హక్కుల సాధనకు పోరాడుతామన్నారు

# అంబేద్కర్ కు వినమ్ర నివాళులు



**అరకులోయ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** సమ సమాజ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు వినమ్ర నివాళు లర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, అపర మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహానాయుని సేవలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి భారత రాజ్యాంగానికి అంబేద్కర్ ప్రాణం పోశారన్నారు.అణగారిన వర్గాలకు కూడా సమాన హక్కులు కలిగి ఉండాలని అపరం మేధావి ఆకాంక్షించినట్టు ఆయన తెలిపారు.బడుగు బలహీన వర్గాల విముక్తి కోసం కృషిచేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత కొనసాగించాలని ఆయన సూచించారు.సామాజికంగా, రాజకీయంగా నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన నడిచిన మంచి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత, కెబిగుడ పంచాయతీ సర్పంచ్ కొర్రా. రాధిక,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగం. చాణక్య,కమ్మిడి. అశోక్, చటారి. కృష్ణారావు, శెట్టి.అప్పాలు, పల్టాసింగి. విజయ్ కుమార్,దురియా. ఆనంద్ కుమార్, పాడి. రమేష్, స్వాభి. రామ్మూర్తి, పాంగి. పరశురాం, శెట్టి. ఆనంద్, కిల్లో. రామన్న, కిముడు. హరి, పాంగి. నరసింగరావు, కొర్రా. అర్జున్, మట్టం. శంకర్, ఒలేసి. రాజ్ కుమార్ బాక. సింహాచలం, గుడివాడ ప్రకాష్ రావు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు పాల్గొన్నారు.

# సిరిపురంలో రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ అత్యవసర సేవలు ఆరంభం

**- 24/7 చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ & OPD సెంటర్ ఆవిష్కరణ**

**- అధునాతన సంరక్షణ సామర్థ్యాలతో పీడియాట్రిక్ అత్యవసర సేవలుకొరకు రూపొందించిన కేంద్రం**




**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ పీడియాట్రిక్ మల్టీ-స్పెషాలిటీ మరియు పెరినాటల్ కేర్ హాస్పిటల్ రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, కైలసమెట్టలో తమ కొత్త 24/7 చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ మరియు OPD సెంటర్‌ను ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖా బ్రతా బాగ్చి, ఈ ప్రారంభోత్సవంలో సీనియర్ వైద్యులు, ఆసుపత్రి యాజమాన్య బృందాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఈ పిడియాట్రిక్ అత్యవసర సేవలు ఆరంభించటం ద్వారా విశాఖపట్నంలో పీడియాట్రిక్ కేర్ సేవలు విస్తరిస్తోంది. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 24/7 అత్యవసర సేవలు మరియు OPD ఆపరేషన్ల ద్వారా, ఈ కేంద్రం ఈ ప్రాంతం అంతటా కుటుంబాలకు సకాలంలో, ప్రత్యేకమైన మరియు సమగ్రమైన పీడియాట్రిక్ సంరక్షణను అందించే సామర్థ్యతను కలిగి ఉంటుంది రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్య బృందం తెలిపారు. భారతదేశంలోని తృతీయ సంరక్షణ కేంద్రాల అధ్యయనాలు పిల్లల అత్యవసర పరిస్థితుల స్థాయిని మరియు తీవ్రతను ప్రముఖంగా వివరించాయి.

# సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎస్టీ కమిషన్ సభ్యుడు హామీ**



**అరకులోయ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ఎండపల్లివలస ఏపీ ఆర్ బాలికల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో.సాయిరాం హామీ ఇచ్చారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో.సాయిరాం చినలబుడు పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వంతల. పూర్ణ తో కలిసి ఏపీ ఆర్ గర్ల్స్ స్కూల్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీలు, బోధన సిబ్బందితో ఆయన కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలను గుర్తించారు. పాఠశాల తరగతి గదులు, హాస్టల్ గదులు,భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మంచినీటి వసతి వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. గిరిజన విద్యార్థినీలకు కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార మెనూ సక్రమంగా అమలవుతుందా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఆరా తీసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాం మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అపరిష్కృత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మీ చదువే మీ భవిష్యత్తు ధైర్యంగా ముందుకు సాగండి. ప్రభుత్వం మీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ నేపథ్యంలో మీరు కష్టపడి చదివితే మీ కుటుంబం,మీ గ్రామం,మన గిరిజన సమాజం ముందుకు సాగుతుందంటూ విద్యార్థినీలను ప్రోత్సహిస్తూ ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ తో తనిఖీ లో పాల్గొన్నవంతల.పూర్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన బాలికలకు నాణ్యమైన విద్య బోధించేలా ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని కోరారు. విద్య తోనే అభివృద్ధి సాధ్యమని, ఈ మేరకు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల నేర నిరోధక సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కమ్మిడి. కృష్ణకుమారి,ఏపీ ఆర్ గర్ల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ నాగరత్నం, బోధన, బోధనేతర సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమృత విశ్వ విద్యాపీఠంలో పీహెచ్‌డీ ప్రవేశాలు

**- చివరి తేదీ డిసెంబర్ 15**

**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** అమృత విశ్వ విద్యాపీఠం డిసెంబర్ 2025 బ్యాచ్‌కు సంబంధించిన పీహెచ్‌డీ (ఫేజ్-2) ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించింది. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ డిసెంబర్ 15, 2025గా నిర్ణయించారు. పీహెచ్‌డీ పరిశోధకులకు విశ్వవిద్యాలయం నెలకు రూ. 30,000 నుంచి రూ. 40,000 వరకు ఫెలోషిప్ అందిస్తుంది. అదనంగా, పరిశోధన పత్రాల ప్రచురణకు ఆర్థిక సహాయం, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల ప్రయాణ వ్యయాలు, ట్యూషన్ ఫీజులో రాయితీలు, ఆధునిక ప్రయోగశాలలు, పరిశోధన సదుపాయాల వినియోగం వంటి అవకాశాలు కల్పిస్తుంది. డాక్టరల్ పరిశోధనను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ప్రత్యేక నిధులను కూడా కేటాయిస్తోంది. పీహెచ్‌డీ ప్రోగ్రాములు ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, మెడికల్ సైన్సెస్, సోషల్ & బిహేవియరల్ సైన్సెస్, హ్యూమానిటీస్, కామర్స్, అగ్రికల్చర్, ఆర్కిటెక్చర్.

# శక్తియాప్ అవగాహన కార్యక్రమం..



నరసన్నపేట, డిశంబర్ 06, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండల కేంద్రంలోని ఎమ్. ఎల్. ఆర్ డిగ్రీ కళాశాలలో శక్తి యాప్ అవగాహన శనివారం నిర్వహించారు. శక్తి టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో టీం సభ్యులు యాప్ ఉపయోగాలు, టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరు యాప్ లోని సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, పోలీస్ చట్టాలు, పోక్సో చట్టం, ట్రాఫిక్ చట్టాలపై వివరించారు. ప్రతి ఒక్కరూ చరవాణిలో శక్తి యాప్ కలిగి ఉండాలని సూచించారు. టీం సభ్యులు ద్రాక్షాయిని ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన టిడిపి నాయకులు...



నరసన్నపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నియోజకవర్గ టిడిపి నేతలు. శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకొని నరసన్నపేట పట్టణం లో లక్ష్మీ థియేటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరము తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో అంబేద్కర్ చిత్రపటాలకి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు మరియు కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గున్నారు...

# చీపురుపల్లి పాఠశాల తనికీ చేసిన వైస్ యంపిపి



కొత్తూరు, డిశంబర్ 06, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధి చీపురుపల్లి ప్రాథమిక పాఠశాల ని మండల వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు శనివారం తనికీ చేశారు.పాఠశాల నిర్వహణ పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు భోధన ను పరిశీలించారు. విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు సక్రమంగా సమాధానాలు చెప్పడం తో ఉపాధ్యాయుడ్ని ప్రశంశించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయడం పట్ల వైస్ యంపిపి ప్రసాదరావు అభినందించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధికి మరింత చేయూత నివ్వాలని ఆయన అన్నారు. ఆయన వెంట కూటమి నేతలు పాల్గొన్నారు.

# బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



అనందపురం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: వేమన వలస కూడలిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన వైసీపీ నాయకులు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని వేములవలస జంక్షన్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఆనందపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమ్మెద అప్పలసూరి మరియు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక సత్యం గారి ఆధ్వర్యంలో, వేములవలస ఎస్సీ కాలనీ యూత్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి సభ్యులు కోరాడ వెంకట్రావు మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు గారు హాజరయ్యారు. ముఖ్య అతిథులు మరియు ఇతర నాయకులు వేములవలస జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి అంబేద్కర్ చేసిన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ విజిలెన్స్ ఎస్సీ /ఎస్టీ కమిటీ సభ్యులు చెన్నా సత్యం, స్థానిక నాయకులు ఉప్పాడ సీతా రాము, మాజీ సర్పంచ్ కోరాడ అప్పలస్వామి నాయుడు,కోరాడ రాంబాబు, ఎర్ర అప్పలనాయుడు. చందపరపు ప్రకాష్ . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిళల అభ్యున్నతికే అతిపెద్ద వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం

- 63 కోట్ల 73 లక్షల నిధులతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ కు శంకుస్థాపన - విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం .శ్రీ భరత్



ఆరిలోవ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: మహిళల అభ్యున్నతి, భద్రత, రక్షణకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముడసర్లోవ, పైనాపిల్ కాలనీ మహిళా ప్రాంగణం లోవర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి అనుమతులను మంజూరు చేశాయని విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం. శ్రీ భరత్ పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత లతో కలిసి జోన్ 2, 13వ వార్డు పైనాపిల్ కాలనీ లో ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయం సమీప ప్రాంతంలో స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ 2024-25" పథకం కింద గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 63 కోట్ల 73లక్షల అంచనా వ్యయంతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలో పరిశ్రమలు ,కంపెనీలు ఎక్కువగా ఉన్నందున ఉద్యోగం చేసే మహిళలు అధికంగా ఉన్నారని, వారి భద్రత, రక్షణ దిశగా కేంద్ర బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విశాఖ నగరానికి 3 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లను మంజూరుకు సహకరించారన్నారు.విశాఖ నగరంలో 3 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి 172 కోట్లు రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేశాయన్నారు 63 కోట్ల 73 లక్షల అంచనాలతో 4 అంతస్తులతో ,204 గదులతో, 616 మహిళలు నివసించేందుకు వీలుగా, అన్ని వసతులతో 18 నెలల్లో ఆధునికంగా నిర్మించి మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు నేడు శంకుస్థాపన చేయడమైనదన్నారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ విశాఖ నగరంలో పరిశ్రమలు, కంపెనీలు ఎక్కువగా ఉన్నందున ఉద్యోగం చేసే మహిళలు కూడా ఎక్కువగా ఉన్నారని, వారు ప్రైవేటు హాస్టల్లో ఎక్కువ అద్దెలు చెల్లిస్తూ నివసిస్తున్నారని, అటువంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో అతిపెద్ద వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.అనంతరం జీవీఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ విశాఖ నగరంలో 3 వర్కింగ్ వుమెన్ హాస్టల్స్ నిర్మాణానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులనిచ్చాయని , గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా ఈ నిర్మాణాలు చేపడుతున్నామని, పార్లమెంటు సభ్యులు కృషితోనే ఈ వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ అనుమతులు లభించాయన్నారు .నేడు ముడసర్లోవ లో 63 కోట్ల 73 లక్షల రూపాయలతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఈ హాస్టల్ నిర్మాణానికి శాసనసభ్యులు సహకారంతో ఈ స్థలం లభించిందని, ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో పార్కింగ్, గార్డెను, కిచెన్, ఇండోర్ గేమ్స్ ,రూఫ్ టాప్ కేఫ్, యోగ ,జిమ్, లైబ్రరీ, మెడికల్ రూమ్ , వార్డెన్ రూమ్, టాయిలెట్స్ తదితర అన్ని మౌలిక సదుపాయాలతో ఆధునిక పద్ధతులతో ఆకర్షణీయంగా 18 నెలల్లో పూర్తిచేసి మహిళ ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విశాఖ నగరంలో ఐటీ ,విద్య, వైద్య , ఇతర పరిశ్రమలు ,వ్యవస్థలు వస్తున్నందున ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు అన్ని మౌలిక సదుపాయాలతో ఈ హాస్టల్ సౌకర్యవంతంగా సురక్షితంగా ఉంటుం దన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు. అనంతరం 13వ వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత,10 వ వార్డు కార్పొరేటర్ మద్దెల రామలక్ష్మి లు మాట్లాడుతూ మహిళలకు సౌకర్యవంతంగా ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం 13వ వార్డులో చేపట్టినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజ నీరు పీవీ సత్యనారాయణ రాజు, 2 వ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయు డు, పర్యవేక్షక ఇంజనీర్లు ఏడుకొండలు, శాంతిరాజు, ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ విమల , స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, జీవీఎంసీ ఇంజనీర్లు,అధికారులు, 13వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసి రావు, కార్యదర్శి తురకపూడి బాలస్వామి, రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి సన్యాసి రావు, టిడిపి నాయకులు కెల్లా సత్యనారాయణ, పాత్ర కొండ ధర్మారావు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, మద్దిల రాజశేఖర్, గాడు అప్పల నాయుడు,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ముగింపు

- సెంట్రల్ రైల్వే మహిళా జట్టు ఛాంపియన్‌షిప్‌ను కైవసం
- దక్షిణ రైల్వే పురుషుల జట్టు ఛాంపియన్‌షిప్‌ను కైవసం

విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: 72 వ పురుషుల, 11వ మహిళల ఆల్ ఇండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు రైల్వే స్టేడియం లో ముగిసాయి. ఈ కార్యక్రమానికి జి ఎం పరమేశ్వర్ ఫంక్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారతీయ రైల్వేల అంతటా అసాధారణమైన అథ్లెటిక్ ప్రతిభను ప్రదర్శించారని, వివిధ రైల్వే జోన్‌ల నుండి 17 జట్లకు ప్రాతినిధ్యం వహించిన 180 మంది వెయిట్ లిఫ్టర్లు 16 పురుషుల, మహిళల విభాగాల జట్టు లను అభినందించారు. ఈ ఛాంపియన్‌షిప్ క్రీడా స్ఫూర్తిని పెంపొందించింది ఫిట్‌నెస్ సంస్కృతిని ప్రోత్సహించిందన్నారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని తక్కువ సమయంలో విజయవంతంగా నిర్వహించి, దానిని గొప్ప స్థాయికి తీసుకెళ్లినందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తెయిర్ అధికారులను ప్రశంసించారు. జనరల్ మేనేజర్ విజేతలు, రన్నరప్‌లు ప్రత్యేక అవార్డు గ్రహీతలకు ట్రోఫీలు మెమెంటోలను అందజేశారు. డి ఆర్ ఏం లలిత్ బోహ్రా ఈ కార్యక్రమానికి మరో అతిథిగా హాజరయ్యారు. వేడుకలో పాల్గొన్న ఎ డి ఆర్ ఏం కె. రామారావు, (ఆపరేషన్స్)టీ ఎం. హరనాథ్, స్పోర్ట్స్ ఆఫీసర్ %ద% సీనియర్ ట్రెజరర్ సీనియర్ జుసుఫ్ కబీర్ అన్సారీ, ఇతర అధికారులు వున్నారు.

వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనకారులు:ఉత్తమ లిఫ్టర్ ఉమెన్ – కోమల్ కోహార్ – నార్త్ సెంట్రల్ రైల్వే ఉత్తమ లిఫ్టర్ పురుషులు– టి మాధవన్– ఉత్తర రైల్వే టీమ్ ఛాంపియన్స్– మహిళలు– విజేతలు– 184 పాయింట్లతో సెంట్రల్ రైల్వే మహిళలు– రన్నర్లు– 174 పాయింట్లతో నార్త్ ఈస్టర్న్ రైల్వే...పురుషులు–విజేతలు– దక్షిణ రైల్వే– 190 పాయింట్లతో, పురుషులు–రన్నర్లు– ఉత్తర రైల్వే– 188 పాయింట్లతో,నిలిచారని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌కె పవన్ కుమార్ తెలిపారు.





# శాస్త్ర జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉండాలి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 06, మేజర్‌న్యూస్:** విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని పొందడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉండాలని ఏయూ మాజీ వీసీ, సెంచూరియన్ వర్సిటీ చాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు అన్నారు. శనివారం ఏయూ ఈసీఈ విభాగంలో నిర్వహించిన విభాగ పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విభాగ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన విద్యార్థి దశలో అలవరచుకోవాలన్నారు. ఉన్నతంగా రాణించాలంటే కష్టించాలన్నారు. ముందుగా నిత్యం తరగతులకు హాజరు కావడం విద్యార్థి నేర్చుకోవాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఇసిఈ విభాగం ఆవిర్భాగం, ప్రగతిని ఆయన వివరించారు. విభాగ పూర్వవిద్యార్థుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆచార్య జి.ఎస్.ఎన్ రాజును సత్కరించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి సహాయం చేసే తత్వం ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు నుంచి నేర్చుకోవాలన్నారు.విభాగానికి మార్గదర్శిగా, స్ఫూర్తిని అదించే వ్యక్తిగా ఆయన నిలుస్తారన్నారు. విభాగాధిపతి ఆచార్య పి.వి శ్రీదేవి మాట్లా డుతూ విద్యార్థిగా, పరిశోధకురాలిగా, సహోద్యోగిగా ఆచార్య జి.ఎస్. రాజుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు దార్శి నికత తమ జీవితాలను మలచిందన్నారు. నేటితరం విద్యార్థులకు ఆయన రోల్ మోడల్గా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు పి. రాజేష్ కుమార్, డాక్టర్ ఎస్.అరుణ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా విభాగ అభివృద్ధిని ఆర్థిక సహకారం అందించి పలు మౌళిక వసతులను సమ కూర్చిన 1989-93 బ్యాచ్ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పూర్వవిద్యార్థులు పాల్గొని ప్రసంగించారు.

# భిన్న సామర్థ్యం గల వ్యక్తులు దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం హ్యూమన్ జెనెటిక్స్ విభాగం, సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇంక్లూజన్ సహకారంతో భిన్న సామర్థ్యం గల వ్యక్తులు (దివ్యాంగులు) ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడానికి ఈరోజు మైత్రి వాక్ 2.0 వాకథాన్ను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజ శేఖర్ ఈ వాకథాన్ను జెండా ఊపి ప్రారంభించారు.తన ప్రసంగంలో, ప్రొఫెసర్ రాజ శేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న వివక్షను రూపు మాపడం, వారిని సమాజంలో భాగంగా చేయడం ఎంతో అవసరమన్నారు. వారు దశావతారం కార్యక్రమాన్ని ప్రదర్శించిన విధానం ఎంతో ముచ్చట గొలిపిందన్నారు. వారిని సమాజంలో భాగం చేసే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. దివ్యాంగులను సామాజిక సమ్మిళితం చేస్తూ వారి సాధికారతకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం, కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్. రాజు మాట్లాడుతూ సమానత్వాన్ని ప్రోత్సహించడం మరియు విధానాల అమలుకు కృషి చేసే దిశగా సామూహిక ప్రతిజ్ఞగా మారుతుందని పేర్కొన్నారు. దివ్యాంగులను సమాజంలో సమ్మిళితం చేయడం అనేది దాతృత్వ చర్య కాదని, ప్రాథమిక మానవ హక్కు అని పునరుద్ఘాటించింది. గౌరవ అతిథి ఏలూరు జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, రాణి తన ప్రయాణంలో ఇంటి వద్ద, విద్యలో మరియు ఉద్యోగంలో తనకు బలమైన మద్దతు లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రూప్-1 సేవలను అభ్యసించడానికి తన ఉపాధ్యాయులు తనను ఎలా ప్రేరేపించారో మరియు ఆమె ఏపీపీఎస్సీ నిర్వహించిన వ్రాత పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి 2004లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, 2010లో డిప్యూటీ కమిషనర్గా పదోన్నతి పొంది, ప్రస్తుతం జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ తన స్థానాన్ని ఎలా చేరుకోగలిగిందో వివరించారు. దివ్యాంగులు కష్టపడి కృషి చేయాలని, సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలని సూచించారు. హ్యూమన్ జెనెటిక్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి. లక్ష్మి మాట్లాడుతూ వైకల్యం ఉన్నప్పటికీ, దివ్యాంగులు జీవితంలోని వివిధ రంగాలలో విజయాన్ని సాధిస్తున్నారని చెప్పారు. ఈ వాకథాన్ దివ్యాంగుల జీవితాల గురించి ఆలోచించడానికి అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో హ్యూమన్ జెనెటిక్స్ విభాగంతో సి ఎస్ ఎస్ ఐ ఎలా సహకరించిందో డైరెక్టర్ డా.పి. సుబ్బా రావు వివరించారు. కళంకం, సామాజిక బహిష్కరణ వివక్షను ఎదుర్కొంటున్న వ్యక్తుల కోసం ఈ కేంద్రం అనేక కార్యకలాపాలను ఎలా నిర్వహిస్తుందో కూడా ఆయన వివరించారు. సామాజిక ప్రక్రియలో భిన్న సామర్థ్యం గల వారిని చేర్చడం దాతృత్వం కాదు, హక్కుల విషయం అని ఆయన పేర్కొన్నారు. మైక్రోబయాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి. సుధాకర్ తమ ప్రసంగంలో దివ్యాంగుల పట్ల సమాజం సానుభూతితో ఉండాలని పిలుపునిచ్చారు. మరియు దివ్యాంగులకు అనుగుణంగా ప్రజా మౌలిక సదుపాయాలను సృష్టించాలని కూడా నొక్కి చెప్పారు. ఈ వాక్ ఎకనామిక్స్ విభాగం వద్ద ప్రారంభమై డా.బి.ఆర్. అంబేద్కర్ అసెంబ్లీ హాల్ వద్ద ముగిసింది. వాక్ ప్రారంభానికి ముందు మరియు తరువాత, విశ్వవిద్యాలయ విద్యార్థులు మరియు స్థానిక పాఠశాలల నుండి భిన్న సామర్థ్యం గల విద్యార్థులు స్కిట్లు, గ్రూప్ డ్యాన్సు ఇతర ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. హ్యూమన్ జెనెటిక్స్ విభాగం విద్యార్థులు మరియు హిడెన్ స్పాట్స్ స్కూల్, పావని స్కూల్, ది న్యూ సన్ ఫ్లవర్ స్కూల్, లెబెన్సోహిల్స్ స్కూల్ ఫర్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజెబిలిటీస్ వంటి వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ వాకథాన్లో పాల్గొన్నారు. అధ్యాపక సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పరిశోధకులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వ్యక్తిగత బాధ్యతతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

### - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వనజ

**పలాస, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కు వ్యక్తిగత బాధ్యత తో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వనజ కోరారు.పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వ కళాశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకాన్ని శనివారం ఆమె పరిశీలించి వాలంటీర్లకు తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వల్ల మీరు నేర్చుకున్నది ఏమిటి అని గ్రామాలు పరిశుభ్రత,అవగాహన సదస్సులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా మీకు నాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు.మీరు చేసే ఏడు రోజులు సేవలు మాత్రమే కాకుండా ప్రతి శనివారం ఒక గంట పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఒకవైపు చదువు,మరోవైపు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కోరారు.శుక్రవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం బాగుందని వాలంటీర్లు కృషితో విజయవంతం చేసినందుకు వారికి అభినందనలు



తెలిపారు.మధ్యాహ్నం జి ఎస్ టి పై హిస్టరీ అధ్యాపకులు భాగ్యలక్ష్మి అవగాహన కల్పించారు.వాలంటీర్లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్,ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎస్ రూప్ సుందర్, అధ్యాపకులు రఘూన్సీ,రాంబాబు, శోభారాణి,అలేఖ్య,సౌజన్య,వాణి, రమణ,పున్నయ్య తదితరులు ఉన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో
# రక్తదాన శిబిరం



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సంస్థ చైర్మన్.. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పృధ్వీతేజ్ ఇమ్మడి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ పృధ్వీతేజ్ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ఉద్యోగులకు వివరించి, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగస్వాములుగా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఏపీఈపీడీసీఎల్ ఉద్యోగులు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సీఎండీ పృధ్వీతేజ్ ఇమ్మడి స్వయంగా రక్తదానం చేసి, కార్పొరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా రక్తదానంలో పాల్గొనేలా స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్.. హెచ్.ఆర్.డి డైరెక్టర్ టి. వనజ, ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్య ప్రకాష్, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్. హరిబాబు, సీజీఎంలు వి. విజయలలిత, బి. అశోక్ కుమార్, డి. సుమన్ కళ్యాణి, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పైక్స్ -26 టెక్నికల్ సింపోజియం పోస్టర్ ఆవిష్కరణ




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 10వ జాతీయ టెక్నికల్ సిపోజియం స్పైక్స్ -26 పోస్టర్ను ఏయూ వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి. రాజశేఖర్ తన కార్యాలయంలో విడుదల చేశారు. మార్చి 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, వర్క్ షాప్స్ మొదలగున్నవి దీనిలో నిర్వహిస్తారు. దేశం నలుమూల నుంచి ఇంజనీరింగ్ విద్యార్థులు, పరిశోధకులు టెక్నికల్ సింపోజియంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.స్వప్న, కన్వీనర్ ఎం. రమేష్ పట్నాయక్, సహ కన్వీనర్ డాక్టర్ ఏ.డైసీ రాణి, విద్యార్థి కో- ఆర్డినేటర్ ఏ. శశికాంత్, ప్రోడమిక్ టెక్నాలజీస్ నిర్వాహకులు రాకేష్, ఆదిత్య, మరియు మూడవ సంవత్సరపు ఇంజినీరింగ్ విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గాదేవి అంబలం పూజ



**ఆరిలోవ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** శ్రీ కనకదుర్గా దేవి పీఠం గురుభవాని త్రినాథ్ భవాని ఆధ్వర్యంలో జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి కూడలిలో అంగరంగ వైభవంగ దుర్గాదేవి అంబలం పూజ ను ఘనంగా నిర్వహించారు. ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసి రావు, స్థానిక అంబేద్కర్ సేవాసంఘం అధ్యక్షులు బుడుమూరి గోవింద్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భవానీలు పలువురిని శాలువతో సత్కరించారు. నంది అవార్డ్ గ్రహీత గాయకులు దుర్గాప్రసాద్ పండా భక్తి పాటలు ఆలపించారు. బుడుమూరి చిరంజీవి, నీలకంఠం,ఎమ్.కోటి మాలధారణ భావనీలు, స్వామిలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి

### ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ జి సుధాకర్



**అచ్చుతాపురం, డీసంబర్ 6, మేజర్‌న్యూస్:** జై భీమ్ సేన జిల్లా కోఆర్డినేటర్ తట్టరాజ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ అయినా జి సుధాకర్ డివిఎంసి మెంబర్ రేభాక మధుబాబు మరియు ఎం అప్పల రాజు లాయర్ తట్ట పెంటియ్య నాయుడు అంబేద్కర్ మే పునాది అధ్యక్షులు రాజన్న బుజ్జిబాబు జై భీమ్ సేన ప్రధాన కార్యదర్శి బీలా శివ గణేష్ ఎక్స్ వైస్ ఎంపీపీ అల్లం అప్పారావు ఏం రాహుల్ ఈ సంతోష్ మరియు మహిళ కోఆర్డినేటర్ ఎం సుజాత ఎరుగుల నాయుడు ఉషా నాగ అప్పారావ్ వై పి రాజు ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున రావు




**పాయకరావుపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా పాయకరావుపేట గవర్నమెంట్ హైస్కూల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రావు జగ్గారావు,దళిత హక్కుల పోరాట సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వడలి శివ ప్రకాష్,సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం,సమ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా నీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే దేశ భవిష్యత్తు శూన్యం అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ పాయకరావుపేట కార్యదర్శి ఎ.నవీన్,వి.రాజు,వి.కిరణ్,కె.ఏసుబాబు,పి.సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో, సైబర్ క్రైమ్ చట్టాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**పాయకరావుపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పాయకరావుపేట సి.ఐ అప్పన్న,ఎస్.ఐ పురుషోత్తం ఆధ్వర్యంలో మంగవరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు ఫోక్సో, సైబర్ క్రైమ్ చట్టాలు,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అస్మిత రగ్బీ "ఖే లో ఇండియా" జిల్లాస్థాయి క్రీడాకారులు ఎంపిక



**అచ్చుతాపురం, డీసంబర్ 6, మేజర్‌న్యూస్:** ఈనెల 10వ తేదీ (బుధవారం) అచ్యుతాపురం (భోగాపురం క్రీడమైదానం) ఉదయం 9 గంటలకు క్రీడాకారిల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షులు కూంద్రపు వెంకు నాయుడు, అధ్యక్షులు డా. ఎస్.ఎన్.వి జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన అండర్ 15 , అండర్ 18, సీనియర్ మహిళల జట్లు ఈనెల 14వ తేదీన గుంటూరులో రాష్ట్రస్థాయి ఎంపిక జరుగుతుందని ఈ పోటీల్లో గెలుపొందిన వారిని 27,28 తేదీల్లో చెన్నైలోని జె ఎన్ స్టేడియం లో జరిగే సౌత్ జోనల్ అస్మిత లీగ్ పోటీల్లో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. అండర్ - 15 బాలికలు 2010 2011 లో జన్మించి ఉండాలన్నారు. అండర్- 18 లో 2007 2008 లో జన్మించి ఉండాలన్నారు.. సీనియర్ మహిళల విభాగంలో 2000,2001, 2002, 2003, 2004,2005, 2006,2007 లో జన్మించి ఉండాలన్నారు.ఒక్కో క్యాటగిరి జట్టు విజేతకు లక్ష రూపాయల బహుమతి ఉంటుందని ఆయన తెలిపారు. గెలిచిన జట్టు క్రీడాకారులకు లినేరుగా చెక్కులు అందజేస్తారన్నారు.ప్లేయర్ రిజిస్ట్రేషన్ కంపల్సరి ఉండాలి. ఇందుకోసం ప్రతి క్యాటగిరి కి ముగ్గురి చొప్పున జిల్లా ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక కోసం గుంటూరు తీసుకువెళ్లనున్నారు .

# దళిత,బహుజనుల అభ్యున్నతికి కృషి చేసిన మహొన్నతుడు అంబేద్కర్

**- దేవరాపల్లిలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం**




**దేవరాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహొన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో జరిగింది. దేవరాపల్లిలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఉప సర్పంచ్, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వార్డు సభ్యులు కాటపల్లి సృజన, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కిలాడీ జ్యోలా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి కాటపల్లి శ్రీను, అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెల్లి వీధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సంఘం, ఆశయ సాధన సంఘం నాయకులు కాటపల్లి అప్పారావు, పతివాడ నాగభూషణం, కంచిమాల అప్పారావు, సబ్బవరపు మాలిబాబు, పోటేల అచ్చిబాబు రొప్పల రాజు,మొలుగు అప్పారావు, కాటపల్లి గణేష్, కంకడాల సన్నిబాబు, కాటపల్లి దేముడు, రంధి సన్ని, ఉల్లి దేముళ్ళు, సబ్బవరపు ఈశ్వరరావు, వెలుసూరి నరసింహమూర్తి, బంగారు రాజు, వడ్డాది లక్ష్మణ్, అల్లు అబద్దం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల బరువుపై ప్రజలకు అవగాహన

**● జ్యోతి హాస్పిటల్ ప్రతినిధి మరియు ప్రముఖ వైద్యులు సిగిలిపల్లి రాజశేఖర్**



**టెక్కలి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఈ మధ్యకాలంలో చిన్నారుల ఆరోగ్యాలపై తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నారుల్లో పౌష్టిక ఆహారం సరైన సమయానికి అందించకపోవడంతో బరువు పెరగకపోవడానికి, అనారోగ్యానికి కారణాలు ఈమధ్య వెంటాడుతూ వస్తున్నాయి. అయితే దీనిపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సూర్య దినపత్రిక ద్వారా జ్యోతి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు సిగిలిపల్లి రాజశేఖర్ సూచనలు ద్వారా ఈ కథనం మీ ముందుకి తీసుకువచ్చింది.



**చిన్నారులు బరువు పెరగకపోవడం కారణాలు:** 1. ప్రధానంగా చిన్నారులు ఆటలుపై ఆసక్తి చూపి సరైన సమయానికి ఆహారం తీసుకోకపోవడం వలన బరువు పెరగకపోవడం సమస్య ఎదురవుతుంది. 2. వివిధ రకాలైన రంగులు వేసిన రుచికరమైన ఆహారం తినడం వలన అనారోగ్యానికి గురవుతూ క్రమేపి బరువు తగ్గుతుంటారు. 3. జీర్ణ సమస్యలు వలన తిన్నది సరిగ్గా జీర్ణం కాకపోవడం, ఎలాంటి ఆహారం తీసుకున్న వాంతులు, జలుబు, దగ్గు లాంటివి వస్తూ బరువు తగ్గుతుంటారు. 4. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు బిజీ షెడ్యూల్లో ఉండిపోవడం వలన పిల్లలకు తగ్గిన ఆహారాన్ని అందించలేక పోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తుందని అంటున్నారు. 5. కొంతమంది పిల్లలు పుట్టినప్పటి నుండి బరువు పెరగకపోవడం సమస్యలు తరచూ కనిపిస్తాయని, మరి కొంతమంది పిల్లలలో సహజంగా ఎదుగుదల నెమ్మదిగా ఉంటుందని సూచిస్తున్నారు.

**చిన్నారుల్లో బరువు పెరగాలంటే ఏం చేయాలి:** 1. పిల్లలకు సమయం బట్టి పౌష్టిక ఆహారాన్ని సరైన మోతాదులో అందిస్తే బరువు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. 2. బరువు పెరగాలంటే పౌష్టిక ఆహారముతో కూడిన అధిక క్యాలరీల ఆహారం అందించాలి, పిండి పదార్థాలు, బియ్యం, బంగాళదుంపలు, కోమ్ము చనగలు వంటి ప్రోటీన్లు ఉంటాయి. 3. రోజుకి కనీసం తగినంత శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలని, ఆనందంగా ఉంటూ కొంత సమయం నిద్రపోయే విధంగా చూసుకోవాలని తెలుపుతున్నారు. 4. బయట దొరికే రుచికరమైన రంగురంగుల ఫాస్ట్ ఫుడ్ భోజనాన్ని దూరం పెడుతూ.. ఇంటిలో దొరికిన పౌష్టిక ఆహారాలతో భోజనాన్ని అందిస్తే బరువు పెరిగే అవకాశం ఉంది. 5. చిన్నారుల్లో ఒత్తిడికి గురవకుండా చూసుకోవాలని, పిల్లల పెరుగుదల కొద్దీ రమేపి బరువు పెరిగే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

చిన్నారులపై తల్లిదండ్రులు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒత్తిడికి గురికాకుండా ఆహారాన్ని క్రమేపి పెంచుకుంటూ పోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తరచూ అనారోగ్యానికి గురవడం, బరువు క్రమేపి తగ్గడం వంటి సమస్యలు వస్తూ ఉంటే తప్పనిసరిగా దగ్గరలో ఉన్న వైద్యులకు సంప్రదించాలని వైద్యులు కోరుతున్నారు.

## చివర శ్వాస వరకు పోరాడినా మహనీయులు బిఆర్ అంబేద్కర్

**బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ**



**టెక్కలి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం చివర శ్వాస వరకు పోరాడిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి సమీపంలో ఉన్న విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు నిజంగా ఎన్నటికీ మరువలేనివని, సామాజిక న్యాయం కోసం పోరాడుతూ దళితులకు, మహిళలకు మరియు కార్మికులకు హక్కులను కల్పించే వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మీనా కుమార్, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు, బాబురావు, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## రట్టిని గ్రామం లో సామాజిక తనిఖీ గ్రామ సభ



**మెలియాపుట్టి, డిసెంబర్ 6. మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రట్టిని గ్రామం లో గత 3 రోజులు నుండి సామాజిక తనిఖీ బృందం పనులు పై తనిఖీలు నిర్వహించారు. శనివారం రట్టిని గ్రామములో గ్రామసభ నిర్వహించారు. గత సంవత్సరం17 లక్షల58 రూపాయలు గ్రామంలో పలు ఉపాధి పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేశారు ఆ నిద్రతో గ్రామంలో ఏ ఏ అభివృద్ధి పనులు చేశారు తదితర అంశాలను గ్రామస్తులకు అడిగి పనులను పరిశీలించారు..ప్రతిపని కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు చక్కగా జరిగాయని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఆడిట్ఆఫీసర్ వెంకట్, ఎస్ ఆర్ పి మాధవ్, ఈసీ. ఆదినారాయణ,సర్పంచ్ ప్రతినిధి హరిచంద్ర సామ్యూల్,ఏఎంసి. డైరెక్టర్ చింతల ప్రశాంత్,మాజీ సర్పంచ్ రవీందర్ జెన్న, కర్రయ్య ఎఫ్ .ఏ , అలిజింగి లింగరాజు, గవీరేష్ సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి దేవాలయంలో శివుని దర్శించుకున్న స్వాములు



**సరుబుజ్జిలి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నుంచి ఈనెల 1వ తేదీ తమ్మినేని విద్యాసాగర్(తంబి) గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమల బయలుదేరిన అయ్యప్ప స్వాములు శిష్య బృందం శనివారం శ్రీకాళహస్తిలో కాళహస్తీశ్వర శివలింగాన్ని దర్శించుకున్నారు.శబరిమలో వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని ఇరుముడులను సమర్పించుకొని, నెయ్యాభిషేకం చేసుకుని అనంతరం శబరిమలతో పాటు పలు పుణ్యక్షేత్రాలను అయ్యప్ప స్వాములు దర్శించుకుంటున్నారు. అందులో భాగంగా తిరుపతి, శ్రీకాళహస్తిలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శిల్లా మల్లికార్జున రావు, నాగరాజు, ముద్దాడ గోవిందరావు, గొండు రమణమూర్తి, వెంకన్న, కెవి రమణమూర్తి, అన్నెపు సురేష్, రేగన సత్యనారాయణ, రమణ స్వామి, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# భారత నిర్మాణ రూపకర్త డాక్టర్ అంబేద్కర్

**-అంబేద్కర్ వర్ధంతిలో ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారత నిర్మాణ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని రాష్ట్ర పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ జీవితము అంకితం చేశారని గుర్తు చేశారు. అంటరానితనం, కులతత్వం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు అని తెలియజేశారు. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, లౌకికవాదానికి, ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్ పర్సన్ కూన వెంకట రాజ్యలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు సంపద రావు మురళి, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తోట రాము, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు,



పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో సచివాలయాలు



**సరుబుజ్జిలి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం జొన్నవలస గ్రామ సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో గ్రామంలోకి వెళ్లే సమయంలో మూమెంట్ రిజిస్టర్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. సచివాలయ సేవలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఉద్యోగులు తమ వృత్తిని సక్రమంగా, బాధ్యతతో పనిచేయాలన్నారు.

## ఏబీవీపీ యూత్ లీడర్ కొన్ని మురళి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**టెక్కలి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** 06 ఏబీవీపీ యూత్ లీడర్ కొన్ని మురళి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ప్రైవేట్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకులు టెక్కలి మండలం అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ,రాష్ట్ర బిజెపి కిషన్ మోర్చా స్టేట్ సెక్రెటరీ అన్నెపు ఉమామహేశ్వరరావు,జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరీ నరేంద్ర పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతను కోరారు. కొన్ని మురళి ఇటువంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని మనస్ఫూర్తిగా అతను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విశ్వ జ్యోతి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిబ్బంది, ఏబీవీపీ మదన్, శ్యామ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపల్లిలో మెడికవర్ ఉచిత వైద్య శిబిరం





**కొత్తూరు, డిశంబర్ 06, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయితీ కేంద్రంలో సర్పంచ్ నిమ్మక కళావతి, సర్పంచ్ ప్రతినిధి రామకృష్ణ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దేశం నేత మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ప్రారంభించారు.ఈ మెడికల్ క్యాంపు లో వైద్యం అవసరమైన గిరిజనులకు ఉచితంగా బిపి, షుగర్, ఇ సి జి వంటి పరీక్షలు చేశారు.పరీక్షలు అనంతరం చికిత్స కోసం మెడికవర్ ఆసుపత్రికి రోగులు తరలించారు. సాధారణ వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ పల్లవి, యల్ తులసీ వర ప్రసాద రావు,కోయిలాపు సంజీవరావు,బిట్ 3 సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు,పడాల వెంకటకృష్ణ, ఇరపాడు గూడ సర్పంచ్ మరియు మండల యస్ టి సెల్ జనరల్ సెక్రటరీ పల్గుణ రావు, మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది చిరంజీవి , బి లీలావతి,యం హైమావతి, కె ప్రశాంత్ ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు పెద్దపీట



**టెక్కలి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలికి చెందిన తైక్వాండో క్రీడాకా రులు శ అచ్చెన్నను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడల కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించిన క్రీడాకారిణి పులిబంద జాస్వికను మంత్రి అభినందించారు. శిక్షకుడు నర్సిపురం శేఖర్ పాల్గొన్నారు.

# విశాఖ స్టేడియంలో చెలరేగిన భారత్..













